జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 8 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 282 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాతపూర్వకంగా స్పందిస్తాం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ
- రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తాం

2

## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్


- "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటన
- ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు"

2

# కార్యవర్గంపై కసరత్తు

**పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశం**

**మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండవచ్చు**



- కేబినెట్ విస్తరణ, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్టానం నిర్ణయిస్తుందన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదు
- సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తాము పని చేస్తున్నాం
- వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు సమాచారం

ప్రజా జ్యోతి, న్యూఢిల్లీ

పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరుపుతోన్నారు. అందులో భాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరుపుతోన్నారు. ఆ క్రమంలో ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ కేబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో - మిగతా2లో

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త

- మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ
- మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం
- దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాల శాఖ
- మార్పులు అవసరమైన వారికీ అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు

ప్రజా జ్యోతి, హైదరాబాద్

రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఊరటనిచ్చింది. లబ్ధిదారుల - మిగతా2లో




# ఢిల్లీ పీఠం ఎవరిది?

- ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఆప్ విజయం
- గత 3 ఎన్నికల్లోనూ ఇంతే- మరి ఈసారి?
- గతంలో పలుమార్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి సీట్లు గెలిచుకున్న ఆప్
- నేడే ఢిల్లీ ఫలితాలు.. ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం

ప్రజా జ్యోతి, న్యూఢిల్లీ

ఆమ్ ఆద్మీ పార్టీ- ఆప్ ఆవిర్భావం నుంచి దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ఎగ్జిట్ పోల్స్ ఆ పార్టీకి వ్యక్తిరేకంగా వచ్చాయి. 2013లో బీజేపీకి 35 సీట్లు, ఆప్‌నకు 17 సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కానీ ఆప్ వాటిని తారుమారు చేస్తూ 28 సీట్లు కైవసం చేసుకుంది. బీజేపీ 32 సీట్లు, - మిగతా2లో

# ఆ అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదు



- ప్రైవేటు ఆస్తుల్ని నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి లేదు
- ప్రైవేటు ఆస్తుల్ని నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి లేదన్న హైకోర్టు
- మార్గదర్శకాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావన్న ధర్మాసనం

ప్రజా జ్యోతి, హైదరాబాద్

ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి గానీ, అధికారులకుగానీ లేదని, దీనికి సంబంధించి చట్టం స్పష్టంగా ఉందని హైకోర్టు తేల్చి చెప్పింది. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎ కింద అనుసరించాల్సిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరని, మార్గదర్శకాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 128 ఎకరాలను విక్రయించడానికిగాను ధరణి వెబ్ పోర్టల్లో స్లాట్ బుకింగ్?కు అవకాశం లేకుండా నిలిపివేయడాన్ని సవాలు చేస్తూ బాచుపల్లికి చెందిన వెంకటసుబ్బయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది కటిక రవీందర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ సాదా బైనామా కింద కొనుగోలు చేశారన్నారు. 1992లో చట్టప్రకారం క్రమబద్ధీకరించుకున్నారని దీనికి సంబంధించి పట్టా కూడా జారీ అయిందన్నారు. - మిగతా2లో




## ఆర్టీసీ కార్మికులను చర్చలకు ఆహ్వానం

- సమ్మెకు దిగుతామని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు
- 21 డిమాండ్లతో నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ జేఏసీ
- ఈ క్రమంలో 10వ తేదీ సాయంత్రం చర్చలకు ఆహ్వానించిన ప్రభుత్వం

హైదరాబాద్

ఈ నెల 10వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు చర్చలకు హాజరు కావాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యాన్ని, ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం ఆహ్వానించింది. తమ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఫిబ్రవరి 9వ తేదీ లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ - మిగతా2లో

# మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అక్రమాలు




- రాష్ట్రంలోని వయోజనులకన్నా ఓటర్ల సంఖ్యే ఎక్కువ
- పేరు, చిరునామా, ఫొటోతో కూడిన ఓటర్ల జాబితా ఇవ్వాలని కోరుతున్నాం
- పార్లమెంటు, శాసనసభ ఎన్నికల ఓటర్ల జాబితా కావాలని అడుగుతున్నాం.
- 5 నెలల కాలంలో కొత్తగా 39లక్షల ఓటర్లు ఎలా చేరారని ప్రశ్న

2

# ఓవరాక్షన్ చేయొద్దు



- హైకోర్టు న్యాయవాదికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక
- అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్‌లో పర్యటించిన రంగనాథ్
- బాధితుల సమస్యలు వింటుండగా జోక్యం చేసుకున్న హైకోర్టు న్యాయవాది ముఖీం
- అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని 2 నెలల్లో పరిష్కరిస్తామని హామీ



# కార్యవర్గంపై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

భాగంగా ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. తాను మాత్రం ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదన్నారు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయమై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. కేసుల విషయంలో చట్ట ప్రకారం వెళతామన్నారు. ప్రతిపక్ష నేతలను త్వరగా అరెస్ట్ చేసి జైల్లో వేయాలనే ఆలోచన తమకు లేదన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తాము పని చేస్తున్నామని ఆయన అన్నారు.

అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తాము కుల గణన సర్వే చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. కుల గణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లవుతుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగినట్లు తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, రెండ్రోజుల్లో ప్రకటన ఉంటుందని ఆయన తెలిపారు.

**రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదు**

తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌ను కోరలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాహుల్ గాంధీతో తన అనుబంధంపై తెలియని వాళ్లు మాట్లాడితే తనకేం సంబంధమన్నారు. ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయని ఆయన తెలిపారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే తాను ముందుకు సాగుతానన్నారు. వ్యక్తిగత నిర్ణయాలు ఉండవన్నారు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. తనకు పని చేసుకుంటూ వెళ్లడమే తెలుసునని, ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

ఈ నేపథ్యంలో పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ సమావేశంలో కేబినెట్‌లో మార్పులపై ఎలాంటి సమాలోచనలు జరపలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి వర్గ విస్తరణ లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు మంత్రివర్గం కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను సైతం పార్టీ అధిష్టానం నేతలు సేకరిస్తున్నట్లు ఓ చర్చ అయితే జరుగుతోంది. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డిలతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షిలతో ఆ పార్టీ అధిష్టానం ఒక్కొక్కరితో చర్చించి.. అభిప్రాయాలను సైతం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుందని.. కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

ఫిబ్రవరి 06వ తేదీ సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు దీపాదాస్ మున్షీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్టానంతో వారు సమావేశమయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం. ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రం రూపొందించామని వివరించారు.

అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే.. కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. అందుకోసం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈ సభలు జరిగేలా ఆ పార్టీ నేతలు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నారు.

# ఆ అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదు

-మొదటిపేజీ తరువాయి

అలా చేయడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం : పెట్టుబడి రాయితీ కింద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలు కూడా పొందారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. ఈ భూమిని విక్రయించడానికిగాను రిజిస్ట్రేషన్ ఫీజు తదితరాలు ఈ - చలానా కింద 30 లక్షలకు పైగా చెల్లించి విక్రయం కోసం స్లాట్ బుక్ చేసుకోవాలనుకుంటే బ్లాక్ చేశారన్నారు. జుల్ఫికర్ అలీఖాన్ అనే వ్యక్తి ఇచ్చిన వినతి పత్రం ఆధారంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ రిజిస్ట్రేషన్ కాకుండా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సర్వే నెం 132, 133లో సాదాబైనామా కింద కొనుగోలు చేశాడని సీసీఎల్ఏకు చెప్పడంతో ఎలాంటి నోటీసు ఇవ్వకుండా రిజిస్ట్రేషను నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. ఆ అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదు : రిజిస్ట్రేషన్లు నిలిపివేసే అధికారం సీపీఎల్ఏకు లేదని తెలిపారు. సెక్షన్ 22ఎ జాబితాలో ఉండటంగానీ లేదంటే కోర్టు ఉత్తర్వులుంటే తప్ప రిజిస్ట్రేషన్ ను అడ్డుకోరాదన్నారు. ఇరువైపుల వాదనలను విన్న న్యాయమూర్తి ప్రైవేటు పట్టా భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎ కింద నిషేధిత జాబితాలో చేర్చే అదికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదని చట్టం స్పష్టంగా చెబుతోందన్నారు. రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22ఎలో పేర్కొన్న పరిధిలోని అంశాల్లోకి వస్తే తప్ప ప్రభుత్వానికి, అధికారులకు ప్రైవేట్ ఆస్తులకు నిషేదిత జాబితాలో చేర్చే అధికారంలేదన్నారు. నిషేధిత జాబితాలోని ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయరాదన్న మార్గదర్శకాలను రిజిస్ట్రేషన్ అధికారులు అమలు చేయాల్సి ఉందన్నారు. దీనికి విరుద్ధంగా చేపట్టిన ఎలాంటి చర్య అయినా చట్ట విరుద్ధమేనని అది చెల్లదన్నారు. అందువల్ల పిటిషనర్?కు చెందిన పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్నట్లయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఉత్తర్వుల కాఫీ అందిన 4 వారాల్లో పూర్తి చేయాలని ఆదేశిస్తూ విచారణను మూసివేశారు.

## సంపాదకీయం

# స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు

వ్యవసాయ క్షేత్రంలో నీరుపెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్నా మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ అనేక లాభాలను రైతులు అర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరినాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35 ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో దాదాపు 10% లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయం ేడింది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేసింది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏదిఏమైనప్పటికీ మెరుగైన ప్రణాళిక, చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. యంత్రాలు, ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం, కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయ - పరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి.

# ఓవరాక్షన్ చేయొద్దు




ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులను కొందరు భయభ్రాం తులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటామని, అదే సమయం లో కోర్టు పరిధిలో ఉన్న అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రెండు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రంగనాథ్ ఈరోజు అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐలాపూర్‌లో గల రాజగోపాల్ నగర్‌లో పర్యటించారు. తమ ప్లాట్లను కొంతమంది కబ్జా చేస్తున్నారంటూ రాజగోపాల్ నగర్ ప్లాట్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదుతో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఐలాపూర్‌లో పర్యటించిన రంగనాథ్ బాధితుల సమస్యలను విన్నారు.

**ఇరువురి మధ్య వాదన**

రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. రంగనాథ్ బాధితుల సమస్యలు వింటున్న సమయంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకున్నారు. న్యాయవాది ముఖీం, 'మీకు తెలుగు వచ్చా' అని హైడ్రా కమిషనర్‌ను అడిగారు. కోర్టు పరిధిలో ఉన్న దానిని చూసేందుకు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఓవర్ యాక్షన్ చేయవద్దని న్యాయవాదిని రంగనాథ్ హెచ్చరించారు. ఇందుకు సంబంధిం చిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అయింది.

**వారిని ముందు పెట్టి కబ్జా చేశారనే ఆరోపణ**

రాజగోపాల్ నగర్‌లో 40 ఏళ్ల క్రితం ప్లాట్లు కొనుగోలు చేశామని, కానీ కొంతమంది వచ్చి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేశారని రంగనాథ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను ముందు పెట్టి ముఖీం అనే న్యాయవాది దీనిని కబ్జా చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయన్నారు. కానీ 1980లలో ప్లాట్లు కొన్న వారిలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలు, పేదవారు ఉన్నారని రంగనాథ్ వెల్లడించారు. కరోనా సమయంలో తాము కట్టుకున్న ఇళ్లను కూలగొట్టారని బాధితులు ఆరోపించారని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి వాస్తవాలు తెలుసుకోవడానికి తాము ఇక్కడకు వచ్చామన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. రాజగోపాల్ నగర్, చక్రపురి కాలనీ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లేఅవుట్లలో నెలకొన్న సమస్యలు తెలుసుకుని, స్థానికంగా ఉన్న పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఐలాపూర్‌లో రాజగోపాల్ నగర్ అసోసియేషన్ బాధితుల సమస్యలు వినేందుకు వచ్చిన కమిషనర్‌తో హైకోర్టు న్యాయవాది, స్థానికుడు ముఖీం మాట్లాడిన తీరుపై రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయి పర్యటన : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో గతంలో కూల్చిన ఇళ్ల ప్రాంతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. రాజగోపాల్ నగర్, చక్రపురి కాలనీ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బాధితుల సమస్యలు సావధానంగా వింటున్న సమయంలో న్యాయవాది ముఖీం జోక్యం చేసుకోవడంపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి తెలివి చూపొద్దంటూ సదరు లాయర్‌కు గట్టి హెచ్చరిక చేశారు. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని రెండు నెలల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. అసలైన అర్హులెవరో తేల్చుతామన్న కమిషనర్ రంగనాథ్, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు.

అసలైన లబ్ధిదారులు ఎవరన్నది తేల్చుతాం : 1980లో తాము కొన్న ఇంటి స్థలాలను ముఖీం అనే వ్యక్తి కబ్జాచేశారని హైడ్రాకు రాజగోపాల్ నగర్ అసోషియేషన్ బాధితులు ఫిర్యాదు చేశారని రంగనాథ్ తెలిపారు. లేఅవుట్‌పై కోర్టులో కేసులు ఉన్న నేపథ్యంలో కోర్టు ఉత్వర్వులను పరిశీలిస్తామని వివరించారు. అసలైన లబ్ధిదారులు ఎవరన్నది తేల్చుతామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా ఏర్పడుతోందని కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు

పారదర్శకంగా సర్వే జరుగుతుంది : సర్వే ఆఫ్ ఇండియా, ఏడీ సర్వేతో పాటు హైడ్రా సిబ్బంది కూడా ఉంటుందని, ఎలాంటి అపోహలకు తావులేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో సర్వే జరుగుతుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ, ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన భూములను కాపాడాలనే సదుద్దేశంతో హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కబ్జాదారులపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మరోవైపు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన అనంతరం న్యాయవాది ముఖీం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాజగోపాల్ నగర్ అసోసియేషన్ తరఫున ఫిర్యాదు చేసిన వారు స్థానికులు కాదని, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కరెంటు బిల్లులు వంటివి వారికి లేవని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐలాపూర్‌కు రావడం చట్టవిరుద్ధం అని ముఖీం విమర్శించారు.

## ఢిల్లీ అధికార పీఠం ఎవరిది?

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ 8 సీట్లకు పరిమితమైంది. 2015లో ఆప్?నకు 35-53 వరకు సీట్లు వస్తాయని, బీజేపీకి దాదాపు 25 సీట్ల వరకు రావొచ్చని మెజారిటీ ఎగ్జిట్? పోల్స్ అంచనా వేశాయి. ఇక 2020లో ఆప్ దాదాపు 54 సీట్లు, బీజేపీ 15 సీట్ల వరకు గెలుస్తుందని చెప్పాయి. ఈ రెండు సందర్భాల్లోనూ ఎగ్జిట్ పోల్స్ తప్పాయి. 2015లో 70 అసెంబ్లీ స్థానాలకుగానూ ఆప్? ఏకంగా 67 నియోజకవర్గాల్లో విజయ దుందుభి మోగించింది. 2020లోనూ 62 సీట్లు సాధించింది ఆప్?. తప్పుతున్న ఎగ్జిట్ పోల్స్? అంచనాల నేపథ్యంలో దిల్లీలో ఈసారి ఎవరు విజయం సాధిస్తారనే దానిపైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

గతంలో లాగా ఎగ్జిట్ పోల్స్ తప్పితే కేజ్రీవాల్ హ్యాట్రిక్ కొడతారు. దిల్లీలో పట్టు సాధించి పంజాబ్?లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్?, జాతీయ పార్టీగా ఆవిర్భవించి ఒకానొక సమయంలో కాంగ్రెస్?కు ప్రత్యామ్నాయంగా మారుతుందా అనే భావన కలిగించింది. అయితే అవినీతి వ్యతిరేక పోరాటంలో పుట్టుకొచ్చిన ఆప్?పై, అవినీతి ఆరోపణలు ఎక్కువయ్యాయి. కేజ్రీవాల్? సహా పలువురు పార్టీ అగ్రనేతలు అవినీతి ఆరోపణలపై జైలుకు వెళ్లారు. ఈ పరిణామాలతో ఆప్? ప్ర?తిష్ఠకు భంగం వాటిల్లిందనే వాదనలు వినిపిస్తున్నాయి. దిల్లీలో కాలుష్యంపైనా ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది ఆప్. ఈ నేపథ్యంలోనే ఎగ్జిట్? పోల్స్ అంచనాలు ఆప్?నకు వ్యతిరేకంగా వెలువడ్డాయి. ఒకవేళ వీటన్నింటినీ దాటుకుని ఆప్? గెలిస్తే ఆప్?నకు తిరుగుండదు. మరోసారి చరిత్ర సృష్టించినట్టే అవుతుంది.

**కౌంటింగ్?కు పటిష్ట భద్రత**

దిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరిగింది. 60.42 శాతం ఓటింగ్ నమోదైంది. క్రితం ఎన్నికల కంటే ఇది 1.56 శాతం తక్కువ. కాగా, ఈసారి 'దిల్లీ దిల్?'ను ఎవరు గెలుస్తారో ఓట్ల లెక్కింపు రోజు ఫిబ్రవరి 8న(శనివారం) తేలనుంది. ఓట్ల లెక్కింపు జరిగే 19 కౌంటింగ్ కేంద్రాల్లో రెండు పారా మిలిటరీ బలగాలు, దిల్లీ పోలీసులతో మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల లోపలికి గుర్తింపు కలిగిన సిబ్బందిని మాత్రమే అనుమతిస్తామని స్పెషల్ సీపీ దేవేశ్? చంద్ర తెలిపారు. లెక్కింపు కేంద్రం ప్రాంతంలో సెల్?ఫోన్ వాడకాన్ని నిషేధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ సమయంలో రాకపోకలు సజావుగా జరిగేలా ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళికను రూపొందించారని చెప్పారు.

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను పౌరసరఫరాల శాఖ కోరింది. రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇదివరకే విడుదల చేసింది. ఇదిలా ఉండగా, కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో మార్పులు, చిరునామా మార్పులు, ఇతర వివరాల నవీకరణలను కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకునే వెసులుబాటును కల్పించింది. కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, దీనికి నిర్దిష్టమైన గడువు అంటూ ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డును అందిస్తామని తెలిపింది.

## ఆర్టీసీ కార్మికులను చర్చలకు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

గత నెల 27న బస్ భవన్‌లో ఆపరేషన్స్ ఈడీకి సమ్మె నోటీసును అందజేసింది. 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేయడంతో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. ఈ మేరకు కార్మిక శాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్లు కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని, రెండు పీఆర్సీలను అమలు చేయాలని, 2021 వేతన సవరణను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీయే కొనుగోలు చేసి నడపాలని, ఇలా మొత్తం 21 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది.

## మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అక్రమాలు

మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంటు, శాసనసభ ఎన్నికల మధ్య 5 నెలల కాలంలో కొత్తగా 39 లక్షల మంది ఓటర్లు చేరినట్లు తెలిపారు. అదెలా సాధ్యమని ప్రశ్నించారు. అందువల్ల తమకు ఓటర్ల జాబితా ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. దిల్లీలో శివసేన-ఉద్ధవ్ ఠాక్రే వర్గం నేత సంజయ్ రౌత్, ఎన్సీపీ శరద్ చంద్ర పవార్ వర్గం నాయకురాలు సుప్రియా సూలేతో కలిసి రాహుల్ గాంధీ శుక్రవారం మీడియాతో మాట్లాడారు.

**కోర్టుకు వెళ్తాం: రాహుల్?**

మహారాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 9.54 కోట్ల మంది వయోజనులు ఉండగా ఓటరు జాబితాలో ఆ సంఖ్య 9.7 కోట్లు ఉండటంపై అనుమానం వ్యక్తం చేశారు. 2019-24 మధ్య కాలంలో కొత్తగా 32 లక్షల మంది ఓటర్లు చేరగా పార్లమెంటు ఎన్నికల తర్వాత కేవలం 5 నెలల కాలంలో కొత్తగా 39 లక్షల మంది ఓటర్లు చేరినట్లు తెలిపారు. ఈసీ మహారాష్ట్ర ఓటర్ల జాబితా ఇవ్వకుంటే తాము కోర్టుకు వెళ్తామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు మేం గుర్తించామని ఎన్నికల సంఘానికి చెబుతున్నాం. పేరు, చిరునామా, ఫొటోతో కూడిన ఓటర్ల జాబితా ఇవ్వాలని కోరుతున్నాం. పార్లమెంటు, శాసనసభ ఎన్నికల ఓటర్ల జాబితా కావాలని అడుగుతున్నాం. కొత్తగా చేరిన ఈ ఓటర్లు ఎవరో తెలుసుకోవాలని ఉంది. మరో కోణాన్ని కూడా మేం గుర్తించాం. అది తెలుసుకోవాలని అనుకుంటున్నాం. ఎంతో మంది పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. ఒక బూత్‌లోని ఓటర్లను మరో బూత్‌లోకి మార్చారు. వారంతా దళితులు, గిరిజనులు, మైనార్టీలు. ఈ మతలబు ఏంటో తెలుసుకోవాలని ఉంది. అనేకసార్లు ఈ విషయాన్ని ఈసీకి దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు"

**'ఓటమి ఖాయమని తెలిసి కొత్త వాదన'**

మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయన్న రాహుల్‌గాంధీ ఆరోపణలను సీఎం దేవేంద్ర ఫడణవీస్ తోసిపుచ్చారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమని తెలిసే ఈ వాదన తెరపైకి తెచ్చారని విమర్శించారు. నాగపుర్‌లో మీడియాతో మాట్లాడిన ఫడణవీస్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆత్మపరిశీలన చేసుకోవాలని లేకుంటే కాంగ్రెస్ తిరిగి పుంజుకోదన్నారు.

**లిఖితపూర్వకంగా స్పందిస్తాం: ఈసీ**

రాహుల్ గాంధీచేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను తాము గౌరవిస్తున్నామని, త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని పేర్కొంది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించి పూర్తి వాస్తవాలు, విధానపరమైన అంశాలతో కమిషన్ సమాధానం ఇస్తుందని తెలిపింది.


## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్

**న్యూఢిల్లీ:** ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు. "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీవల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు. భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. "చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్ర, టెక్నాలకీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

# నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

ఎమ్మెల్యే రామారావు పటేల్ ను సన్మానించిన నాయకులు

**బాసర:07ఫిబ్రవరి(ప్రజా జ్యోతి) :** ముథోల్ మండలంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం కొరకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసినందు కు ఎమ్మెల్యే రా మారావు పటేల్ కు బీజేపీనాయకులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. శు క్రవారం బైంసా పట్ట ణంలోని ఎమ్మెల్యే నివాసంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువా తో సన్మానించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మె ల్యే రామారావు పటేల్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మండలంలోని సీసీరోడ్లు, డ్రైనేజీలు గ్రామంలో నెలకొన్నతదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చినట్లయి తే సత్వరమే పరిష్కరిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ దేవోజీ భూమేష్, కారేగాం మాజీ ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు తాటి వార్ రమేష్,రుమోళ్ల జీవన్, కాసారం శ్రీకాంత్ తో పాటు తదితరులున్నారు.

# బాసరలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల భూమి పూజ



భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ శైలజ సతీష్ రావు






**బాసర, ఫిబ్రవరి7 (ప్రజా జ్యోతి):** బాసర గతంలో చదువుల తల్లి జ్ఞాన సరస్వతీ కొలువైన బాసరలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల నడుపబడి కొన్ని కారణాల వల్ల 10 సంవత్సరాల క్రితం మూతపడింది సంస్కారయుతమైన విద్యను అందించే శిశు మందిర్ మూతపడం బాసర గ్రామ ప్రజలకు వెలితి అనిపించింది ఎలాగైనా సరే శ్రీ సరస్వతీ శిశు మందిర్ ను తిరిగి పునఃప్రారంభించాలనుకున్న హితైషులు, పూర్వ విద్యార్థులు, పూర్వ పోషకులు బాసర మాజీ సర్పంచ్ సతీష్ రావు పట్టుదలతో అందరూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని వారి నిర్ణయాన్ని శ్రీ సరస్వతీ విద్యాపీఠం పెద్దలకు తెలియజేశారు. దీంతో శ్రీ సరస్వతీ విద్యాపీఠం పెద్దలు గ్రామ పెద్దలతో కలిసి కొండూర్ ప్రతాప్ రావ్ గారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ నిర్ణయం మేరకు ఈరోజు వేకువ జామున ఉ.2:45 ని.లకు భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు అనంతరం ఉ.10:00 గం.లకు పాఠశాల పునఃప్రారంభ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ రావు కొండూరి ప్రతాప్ రావు సిహెచ్ సాయినాథ్ బిజెపి మండల ప్రెసిడెంట్ సాయినాథ్ శ్రీ సరస్వతీ విద్యాపీఠం సంఘటన మంత్రి శ్రీ పతకమూరి శ్రీనివాస్ , సిబిఆర్ ప్రసాద్, పరమానంద బన్సల్ పాల్గొని మార్గదర్శనం చేశారు. వీరితో పాటు క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ శ్రీ రావుల సూర్య నారాయణ విభాగ్, జిల్లా అధికారులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ ముధోల్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల పునఃప్రారంభం కావడం పట్ల అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## బాసర మండల బిజెపి అధ్యక్షుడు కి ఘనంగా సన్మానం



**బాసర ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** బాసర మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పుట్నాల సాయినాథ్ తో పాటు ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్ ను స్థానిక వ్యాసపురి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించి భగవద్గీతను అందజేసిన వ్యాసపురి కన్యకా పరమేశ్వరి ట్రస్టు ఇంచార్జి సంతోష్ గణేష్ గాదేవార్

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బోథ్, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల లోని 33 /11కె.వి బోథ్ పొచ్చెర విద్యుత్ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా బోథ్ పొచ్చెర సబ్ స్టేషన్ ల పరిధిలో గల గ్రామా లలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు బోథ్ అసిస్టెంట్ ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోథ్ పొచ్చెర సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని తెలిపారు. దీంతో ఈ మేరకు అంతరాయానికి వినియోగదారులందరూ సహకరించా లని తెలియజేశారు.

## సమాచారం అందించని సమాచార శాఖ అధికారి







ముందస్తు సమాచారం అందించని జిల్లా పౌర సమాచార సంబంధాల శాఖ

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :** ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని ప్రభుత్వ పథకాల వివరాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని వివిధ పత్రికల రూపంలో ప్రజలకు తెలియపరచడం ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమాచారాన్ని ముందస్తుగా ఆయా పత్రికలకు అందించడంలో విఫలం చెందిన జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని అందించడంలో జిల్లాలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే అతి ముఖ్యమైన అధికారి తమకు ఇష్టం వచ్చినట్లు కొన్ని పత్రికలకే మాత్రం సమాచారాన్నిస్తూ మిగతా పత్రికలు సమాచారం అందించని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిపై చట్టపర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది వర్కింగ్ జర్నలిస్టులకు జిల్లాలో అధికారుల అధికారిక కార్యక్రమాల సమాచారాన్ని సకాలంలో అందించని డిపిఆర్ఓ కొందరికి మాత్రమే సమాచారం ఇస్తూ పక్ష పాత్రగా వేవరిస్తు జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీస్తున్న వైనం ఇలాంటి అధికారుల వల్లనే అభివృద్ధికి ఆమడ దూరంలో జిల్లా ఉంద నడంలో సందేహం లేదనిపిస్తుంది ఇట్టి అధికారిపై వెంటనే చర్యలు చేపట్టి సకాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు అధికారిక సమాచారం అందే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# వాంకిడి గ్రామ సమస్యలు పరి ష్కరించడానికి కృషి







బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఎమ్మెల్యేని ఘనంగా సన్మానిం చిన వాంకిడి మైనార్టీ సభ్యులు

వాంకిడి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వసతుల పరిశీలన

**నేరడిగొండ ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** నెరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామం అభివృద్ధి కి శాయ శక్తులా అన్ని రంగాలలో అభివృద్ధి కి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ వాంకిడి లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా మస్జీద్ లో ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ కి మైనా ర్టీ సభ్యులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మైనార్టీ ల సమస్యలను ఎమ్మెల్యే అని ల్ జాధవ్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి పలు సమస్యలను ప్రజల ద్వారా అడిగి తెలుసు కున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీ లించారు. అనంతరం జిల్లా ప రిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెల కొన్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. త్వరలోనే సమ స్యలన్నిటికి పరిష్కారం చూపు తానని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి వసతుల గురించి తెలుసుకు న్నారు. విద్యార్థులు చదువులో రాణించి వదూర్ గ్రామ పేరును నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ రాజు, నెరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి,ఆయా మండ లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విజయం వెనుక ఉ న్న అదృశ్య శక్తి రమా బాయి




కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ విజయం వెనుక ఉన్న అదృశ్య శక్తి రమాబాయి అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇం చార్జ్ మాత్రం సుగుణక్క అన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని అశోకబుద్ధ విహారంలో రమా బాయి అంబేద్కర్ 128వ జ యంతి వేడుకలు ఘనంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాం గ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ క్క రమాబాయి ఫొటోకు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ మా తా రామాబాయి అంబేద్కర్ ఒక త్యాగాల తల్లి అని కొని యాడారు. ఒక మహిళ వెనుక మగాడు ఉంటాడని మనం వాడుకునే పదం, ఈ దంపతుల విషయంలో మాత్రం మగాడి వెనుక మహిళ ఉందని చెప్పుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.అంబేద్కర్ విజయం వెనుక ఉన్న అదృశ్య శక్తి రమా బాయి అని చెప్పారు. పేద పి సికి పిడకలు కొట్టి తన భర్త డా క్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం డబ్బులు పం పించిన గొప్ప మహిళ అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ జాతికి చేసిన సే వలు, రాజ్యాంగంలో కల్పించి నహక్కులు,రిజర్వేషన్లు,మనం అనుభవిస్తున్న ప్రతి ఒక్క దాని వెనుక మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగం ఉందని తెలిపారు. ఆమె చేసిన త్యా గాలు చిరస్మర ణీయమని, మహిళలు, యువతులు ఆమె అ డుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగాన్ని మార్చడా నికి బీజేపీ ప్రయత్నాలు చేస్తుం దని, ఇటీవల కేంద్ర మంత్రి అ మిత్ షా పార్లమెంట్ లో మా ట్లాడిన మాటలు రాజ్యాంగాన్ని కించపరిచేలా ఉన్నాయని, మ హిళలు ముందు వరుసలో ఉం డి ఉద్యమించినప్పుడే ఓట్ల వి ప్లవం వస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో రామాబాయి అంబే ద్కర్ మహిళా సంఘం సభ్యు లు పాల్గొన్నారు.

## పట్నాపూర్ గ్రామంలో సందర్శించిన అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



**జైనూర్ ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామం శ్రీ పూలజీ బాబా సంస్థానంలో భక్తుల కొరకు నిర్మిస్తున్న మరుగుదొడ్లులను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు త్వరగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ గారికి సూచించారు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలికల యందు నీటి నీటికొరత ఎక్కువ ఉండడం వలన అక్కడ సందర్శించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు నీటి సమస్య త్వరలో ఐటీడీఏ నిధులతో పరిష్కారం చేస్తాం అని తెల్పారు పట్నపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు అక్కడ అంగన్వాడీ టీచర్ విద్యార్థుల వివరాలు నమోదు లేకపోవడంతో వెంటనే సిడిపిఓకు వివరాలు అందించాలి అని కోరారు అంగన్వాడీ కేంద్రంలో వచ్చే చిన్నారుల వివరాలు నమోదు చేయాలి గ్రామంలో నర్సరి లో మొక్కలను పరిశీలించారు అనంతరం పానపటర్ ఆశ్రమ పాఠశాల యాందు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు వారితో పాటూ ఐటీడీఏ ఏఈ ఇందల్ ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి గ్రామ కార్యదర్శి అంజన్న పట్నాపూర్ యూత్ ఆద్యక్షుడు ఆత్రం రాము ప్రధాన ఉపాధ్యాయులు అరుణ రాజేంద్రప్రసాద్ తాజా మాజీ సర్పంచ్ బాలాజీ తదితరులు ఉన్నారు

## అధికారులకు సన్మానం






**బోథ్, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** ఇటీవల నూతనంగా ఏర్పడిన సోనాల మండల నూతన ఎంపీడీవో రాజేశ్వర్ తహసిల్దార్ మల్లేష్ లు నియమితులై పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని వారి కార్యాలయాల్లో అధికారులను సిబ్బందిని సోనాల మాజీ సర్పంచ్ చెట్ల పెల్లి సదానందం గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ అధికారులకు సోనాల గ్రామ ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కొత్త మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్రాల తండా మాజీ సర్పంచ్ సకారం జీవన్ కుమార్ సుధీర్ రెడ్డి చిన్నయ్య కిష్టయ్య శంకర్ నరేందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగు నివారణ దినోత్సవం పై సమావేశం



**బాసర ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన బాసరలోని విద్యా వనరుల కేంద్రంలో జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ- ప్రైవేటు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు- వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి జి. మైసాజి మాట్లాడుతూ ఈనెల 10న నిర్వహించి జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా 1నుండి 19 సంవత్సరాల లోపు వారికి నులి పురుగు నివారణ కొరకు ఆల్బెండజాలు మాత్రలను వేయాలని సూచించారు. అదేవిధంగా ఇటీవలే పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా హైదరాబాద్లో జిల్లా విద్యాధికారులకు నిర్వహించిన సమావేశంలో పలు సలహాలు సూచనలు ఇచ్చారన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో అమలుపరిచి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ ఆకాష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాసరలో నగర సంకీర్తన

**బాసర, ఫిబ్రవరి7 :** బాసర మండల కేంద్రంలో శనివారం రోజున ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏకాదశి నాడు చేసేటువంటి నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఉదయం వ్యాస మందిరం నుండి ప్రారంభం చేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. సమయం 5 గంటల నుండి 6:00వరకు అఖండ హరినామ సంకీర్తన గ్రామ భక్తమండలి తరఫున నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జ్ఞాన సరస్వతి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని, ధర్మ స్థాపనకు సహాయకరంగా ఉండాలని కోరారు.

## ఘనంగా మాత రమాబాయి అంబేద్కర్ జయంతి



**బాసర, ఫిబ్రవరి7 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన ముధోల్ లోని నాగ్ సేన్ యూత్ ఆధ్వ ర్యంలో శుక్రవారం మాత రమా బాయి అంబేద్కర్ 127వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ముందుగా డాక్టర్ బి.ఆ ర్ అంబేద్కర్, మాతా రమా బాయి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిం చి,పంచశీల జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆ ర్.అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎం తో కీలకంగా ఉందన్నారు. అం బేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆ రోగ్యం బాగాలేని సమయంలో నూ అంబేద్కర్ చదువుకు డ బ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి అన్నారు. బా బాసాహెబ్ చేపట్టిన ఉద్యమం లో ఎక్కడ ఆటంకాలు కలుగ కుండా సహకరించిన గొప్ప మహిళ అన్నారు. ఈ కార్యక్రమంలో సాయన్న, విశ్వంబర్, గంగాధర్, వందేమాతరం, కపిల్,అంకుష్, అనిల్,నాగేష్,అమూల్, నాగ్ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బాసర అమ్మవారి ఆదాయం 12,27575



**బాసర ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి) :** మాఘమాసం దశమి రోహిణి నక్షత్రం శుభముహూర్తయం సందర్భంగా బాసర శ్రీ జాన సరస్వతి అమ్మ వారి కి సమర్పించిన ఆదాయాన్ని శుక్రవారం అధికారులు లెక్కించారు. మొత్తం 12,27,575 ఆదా యం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రత్యేక అక్షరాభ్యాసం ద్వారా 6,7,8000, సాధారణ అక్షర అభ్యాసం ద్వారా45,300,మండప ప్రవేశం ద్వారా 1,20,000, లడ్డు ప్రసాదం 1,75374, రూ.50మండప ప్రవేశం ద్వారా 5400, పులిహోర ప్రసాదం72,200, అభిషేకం లడ్డు ద్వారా 182300 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికల బోర్డ్స్ ఏర్పాటు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి






**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** జాతీయ రహదారి 167 పై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో బొందలకుంట,మక్తల్ పట్టణ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికలను, స్పీడ్ బ్రేకర్స్, బరికేట్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపించే సమయంలో రహదారిపై సైన్ బోర్డ్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని, మితి మీరిన వేగంతో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు సీట్ బెల్టు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. భూత్పూర్ మున్సిపాలిటీలోని 4, 5, 9, 10 వ వార్డులు, శివాలయం, పాతగేరి, నల్లగుట్ట తాండ, మీట్యతాండ, వాల్య తాండ, బొట్లగడ్డ తాండ, నక్కలబండ తాండ, శేరిపల్లిలలో గ్రామాలలో సి.సి రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఊర చెరువు సమీపంలో ఉన్న డైన్ నుండి శివాలయం, శివాలయం వద్ద వున్న కల్వర్టు నుంచి నాగర్ కర్నూల్ రోడ్డు వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ వరకు మేజర్ స్టోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ అవసరాల కోసం కొత్తగా తీసుకున్న ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ లను ప్రారంభించి, మహిళా సంఘాలకు కోటి రూపాయల రుణాలను పంపిణీ చేశారు. అనంతరం మూసాపేట, అడ్డాకుల మండలం కొత్తగా మంజూరైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందజేశారు. అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూర్ నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి కార్యదర్శులు గంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మూసాపేట, అడ్డాకుల, మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, తోట శ్రీహరి, నాయకులు తిరుపతయ్య యాదవ్, దోనూరు హేమవర్ధన్ రెడ్డి, సునీత్ కుమార్, దశరథ రెడ్డి, వేఘనాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అడ్డాకుల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల పరిధిలోని కం దూరు గ్రామంలో మాంది పేట మన్నె మ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయ కులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటవరం శంకర్, ఆర్టీసీ మన్యం, వెంకటయ్య, బుచ్చయ్య, మహేష్, ఆనంద్, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**అడ్డాకుల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను శుక్రవారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని, గోర్ బోలి నీ భారత రాజ్యాంగం 8 వ షెడ్యూల్ లో చేర్చాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హర్యానాయక్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ నాయక్, రవి రాథోడ్, హర్యానాయక్, టీచర్ రవినాయక్, హెంచెందర్, రాములు, సంజీవ రెడ్డి, పాల్గొన్నారు..

# సిఎంఆర్ ఎఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

**అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**
**లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ప్రొసీడింగ్ అందజేత**




**నాగర్ కర్నూల్ మార్క్ 7( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించి పీడిత తాడిత పేద ప్రజలకు భరోసాగా నిలుస్తున్న సిఎంఆర్ఎఫ్ ఫండ్ ఒక సంజీవ వరప్రదాయినిగా పేద ప్రజలకు పనిచేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో వివిధ రోగాలతో బాధపడుతున్న వివిధ మండలాలకు చెందిన వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులతోపాటు వివిధ మండలాలకు చెందిన నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ తో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి లో వైద్యం అందించడంతోపాటు ప్రాణాలు కాపాడడం జరుగు తుందని సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరంతో పాటు భరోసా కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని తాడిత పీడిత ప్రజలకు తెలంగాణ రాష్ట్రం పేద ప్రజల సంక్షేమ కోసం అహర్నిశలు పాటుపడుతుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా లక్షలు ఖర్చు చేసి కార్పొరేటర్ స్థాయిలో వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులతోపాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకై విరాళాల సేకరణ పత్రాల ఆవిష్కరణ

**వివేకానంద విరాళాల సేకరణ పత్రాలను ఆవిష్కరించిన నేరడగం సిద్ధలింగేశ్వర మహాస్వామి**
**మక్తల్ కేంద్రములో వివేకానంద విగ్రహం స్థాపించడం అందరికీ ఆదర్శనీయం: నేరడగం పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం పీఠాధిపతులు పంచమ సిద్ధలింగస్వామి**
**విగ్రహ ప్రతిష్ఠకు తనవంతుగా ఆర్థిక సహకారం అందించి ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని కోరిన స్వామిజీ**






**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ తెలిపారు. వివేకానంద విగ్రహ ఏర్పాటుకై చాలా మంది శ్రేయోభిలాషులు విగ్రహ దాతలుగా ముందుకు వచ్చినప్పటికీ మక్తల్ పట్టణ పరిసర గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులందరీ భాగస్వామ్యంతోనే విగ్రహ ఏర్పాటు జరగాలనే భావనతో అందరి సహకారంతోనే విగ్రహ ఏర్పాటు చేయాలని సంఘపరివార సభ్యులందరూ కలిసి నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరంసంఘ పరివార క్షేత్రాల సభ్యులు అంతా కలిసి నేరడగం మఠం సందర్శించి శ్రీ సిద్ధలింగేశ్వర స్వామి చేతుల మీదుగా వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన విరాళల సేకరణ పత్రాలు విడుదల చేశారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆధ్యాత్మిక, సేవ భావనలలో మక్తల్ ప్రాంతం చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నదని అలాంటి ప్రాంతంలో స్వామి వివేకానంద విగ్రహం లేదన్న వెలితి ఉండేదని అలాంటిది ఆ స్వామి విగ్రహ ప్రతిష్టాపన విరాళాల సేకరణ కార్యక్రమం తమ చేతుల మీదుగా ప్రారంభం చేయించడం నిజంగా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని తనకు కల్పించిన ఏబీవీపీ వారిని సంఘ పరివార క్షేత్రాల సభ్యులను అభినందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో యువత ఎన్నో పెడు దారులు పడుతూ తమ జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారని స్వామి వివేకానంద జీవితాన్ని వారి బోధనలను ఆదర్శంగా తీసుకున్నట్లయితే సామాజికంగా వ్యక్తిగతంగా కూడా చాలా ఉపయోగకరమైన జీవితం గడపవచ్చని సూచించారు. దేశ విదేశాలకు భారతదేశ కీర్తిని ప్రసరింప చేసిన స్వామి వివేకానంద విగ్రహ నిర్మాణానికి తన వంతుగా కొంత ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామని మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు అందరూ కూడా విగ్రహ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం ఏబీవీపీ సభ్యులు స్వామి వారిని సత్కరించి వివేకానంద చరిత్ర పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పరివార క్షేత్రాల సభ్యులు కావలి వెంకటేష్ , చంద్ర శేఖర్ , అంజనేయ రెడ్డి , కుర్మయ్య , కాంత్ కుమార్ , వినయ్ ,శరణ్ , సందీప్ , నాని,రాహుల్,మూర్తి,రాజేష్,అక్షయ్ నేరడగం గ్రామస్తులు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం







**మద్దూర్,కొత్తపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు.శుక్రవారం రోజు మద్దూర్ కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం అని అన్నారు.మద్దూర్ కొత్తపల్లి మండల కేంద్రంలో మద్దూర్ 108,కొత్తపల్లి62 వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ పథకం, మరియు ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకటరామిరెడ్డి,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడు,కొత్తపల్లి తాసిల్దారు జయరాములు, ఆర్ఐ అమరేందర్,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి,తిరుపతి రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఎండి రహీం, యాజిన్,సి.చంద్రప్ప,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**అడ్డాకుల, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మునగాల బోసు, బలిజపల్లి గ్రామానికి చెందిన నరసింహ, ఎర్రజమని మొగులయ్యలు ఇటీవల ప్రమాదానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం అడ్డాకుల మాజి జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి బాధితుల కుటుంబాల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, ఎలుసరి బాలరాజు, మేస్త్రి దానియేలు, చంద్రకాంత్ (బాబు), కిన్నెర దానియేలు, మహేష్ యాదవ్, డి. శ్రీనివాస్ యాదవ్, మనోహర్, రమేష్, ప్రశాంత్, పెద్దమందడి మాజీ ఎంపీపీ దయాకర్, మాజీ సర్పంచ్ లు సుమతమ్మ భీమ్ రెడ్డి, పద్మ, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య, గణేష్, సింగల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి, శ్రీధర్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుగురు నరసింహ, కోట్ల గురు భాస్కర్ రెడ్డి, కోట్ల రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ శివ, చంద్రయ్య, కురుమూర్తి, పాల్గొన్నారు.

# బంజారాలను సరైన మార్గంలో నడిపిన మహనీయుడు సేవలాల్ మహారాజ్




**జడ్చర్ల లో సేవాలాల్ మహారాజ్ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్**

**జడ్చర్ల : ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** బంజారా జాతి సంచార జీవనం విడి తండాలను ఏర్పాటు చేసుకొని వ్యవసాయ వృత్తిని ఎంచుకొని చెడు అలవాట్లను మాని చదువు వ్యాపారం వైపు నడిపిన మార్గ నిర్దేశకుడు మహానీయుడు సేవలాల్ మహారాజని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు శుక్రవారం జడ్చర్ల పట్టణంలో డెంటల్ ఆసుపత్రి ప్రారంభానికి ఆయన స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం పోలేపల్లి స్టేజిలో ఓ ప్రైవేట్ పరిశ్రమ స్పీకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం లంబాడి హక్కుల పోరాట సమితి సేవాలాల్ జయంతి ఆలయ కమిటీ గిరిజన సంఘాల సమైక్య వారు ఏర్పాటుచేసిన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవ పోస్టర్ను విద్యన సంఘాల నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి స్పీకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ కళాభవన్ ఎదురుగా ఉన్న స్థలాన్ని సేవలాల్ భవన్ నిర్మాణానికి 1000 గజల స్థలం కేటాయించి నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని అదేవిధంగా సిగ్నల్ గడ్డ ప్రాంతంలో అంబేద్కర్ పూలే విగ్రహాల సరసన సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని స్పీకర్ కు గిరిజనలు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్, లోకేష్ నాయక్, 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహన్, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు రామచంద్రనాయక్, రాజు నాయక్, వెంకటేష్, బాలకోటి, రమేష్ నాయక్ ,రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ పెంపు కోసం 10న ఢిల్లీలో ధర్నా

**కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ 5000కు పెంపు కోసం ఫిబ్రవరి 10న ఢిల్లీ లో జరిగే ధర్నాకు బయలుదేరిన ఎన్ పి ఆర్ డి నారాయణ పేట జిల్లా బృందం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:** కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 300 నుండి 5000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ ధర్నాకు బయలుదేరిన ఎన్ పి ఆర్ డి నారాయణపేట జిల్లా బృందం జిల్లా ప్రధాన కార్యదర్శి కాశప్ప మాట్లాడుతూ శుక్రవారం రోజు నారాయణ పేట జిల్లా నుండి బయలుదేరుతున్న సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ మరియు కార్యదర్శి కాశప్ప మాట్లాడుతూ దేశంలో 2011 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది నిత్యవసర సరుకుల ధరలు 300 రెట్లు పెరిగినవి కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది ధరలు పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిర గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికీ వర్తింపు చేయాలి అలాగే ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 0.025% కేటాయించడం వికలాంగుల అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడదు వెంటనే బడ్జెట్ వికలాంగులకు పెంచాలని అన్నారు.2016 వికలాంగుల పరిరక్షణ చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని కోరారు అలాగే వికలాంగులందరికీ అంతోదయ కార్డ్స్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని ఈ సందర్భంగా అన్నారు.రైళ్లలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునర్దించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల రాయితీలను పొందెందుకు యు డి ఐ డి కార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఆర్డీ జిల్లా కోశాధికారి బాబు మరియు జిల్లా నాయకులు రవి,ఉపాధ్యక్షులు కృష్ణ,మల్లేష్ ఉపాధ్యక్షులు రంగయ్య మరియు ఇబ్రహీం వెంకటమ్మ బాబు హనుమంతు జయమ్మ తదితరులు బయలుదేరడం జరిగినది.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**మరిపెడ,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)లో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఉదయం ఆలయంలో జరిగింది.ఆలయ శాశ్వత ఛైర్మన్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,వైస్ చైర్మన్ నూకల అభినవ్ రెడ్డి,ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి,కార్యదర్శి మరియు కోశాధికారి ఉల్లి శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వర్ రావు,వెంపటి, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ,వెంపటి. కృష్ణమూర్తి,మచ్చా వెంకట నర్సయ్య,బోడ రూప్ల నాయక్,వెరమరెడ్డి నర్సింహారెడ్డి, తల్లాడ మురళి,ఉప్పల కృష్ణ మూర్తి,కొంపెల్లి. వేణుగాపాల్ రెడ్డి,గుండగాని బాబురావు,గూడూరు నాగేశ్వర్ రావు,వుల్లి





విద్యారాణి,బూరుగు దిలీప్ కుమార్ చే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రామసహాయం సురేందర్ రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామనీ తెలిపారు.

## నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 7 ,ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య కూతురు జ్యోతిర్మయి – సందీప్ ల నిశ్చితార్థం వేడుకలో శుక్ర వారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి,పూస మధు,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిరైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి



**తొర్రూరు, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి ):** ఆరుగాలం కష్టపడుతున్న రైతు తమ పంటను మార్కెట్ తీసుకోపోతే సరైన రేటు లభించడం లేదని అఖిలభారత ఐక్య రైతు సంఘం (కేఐయుకెఎస్) తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కుల యాకయ్య అన్నారు. సంఘం డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం తొర్రూరులోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగింది. డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల రాములు అధ్యక్షత వహించగా యాకయ్య మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన మిర్చి రైతులు నేడు కనీసం మద్దతు ధర లభించక దిక్కు దోచని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే నెలలో మిర్చికి క్వింటాల్ 21 వీలుఉండగా నేడు 12వేలు కూడా పలకటం లేదని అన్నారు. వ్యాపారస్తులు రేట్లు తగ్గించి రైతులను వారి శ్రమను దోచుకుంటుంటే సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దొంగ నిద్ర నటిస్తుందని అన్నారు. విత్తనం నుండి మొదలుపెడితే పంటలు వచ్చేవరకు రాత్రి పగలు తేడా లేకుండా రైతు వారి కుటుంబం శ్రమచేసి పంటలను ఉత్పత్తి చేస్తే పెట్టిన పెట్టుబడి రాకపోవడం సరికాదని అన్నారు. అనేక నకిలీ విత్తన, పురుగుమందుల కంపెనీలు రైతులను దివాళా తీయిస్తుంటే ప్రభుత్వ శాఖలు పట్టించుకోవటం లేదని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని హామీ ఇచ్చిన మోడీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి గింజ వరకు కొంటూ బోనస్ యిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుల గురించి ఎందుకు పట్టించుకోవటం లేదని అన్నారు. వ్యాపారస్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే వ్యవసాయ,మార్కెట్ శాఖలు పంట తెచ్చిన రైతుకు మార్కెట్లో సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని వారన్నారు. మిర్చి రైతుకు సరైన మద్దతు ధర లభించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని యుద్ధ ప్రాతిపదికలో మిర్చి రైతులకు తగు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు గద్దల వెంకటయ్య,గజ్జి యాకయ్య, దొడ్డ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

**– వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**– టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగ రాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, వల్లేపు భాగ్యరాజు, కార్యవర్గ సభ్యులు కొడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏవైఎస్ ఆధ్వర్యంలో మాతా రమాబాయి జయంతి వేడుకలు

**టేకుమట్ల ఫిబ్రవరి 07 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో మాత రమాబాయి 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా.ఈ కార్యక్రమానికిఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్.టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూబిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంఅమలులోకి వచ్చి 75 సంవత్సరాలు మన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ముసాయిదా కమిటీ చైర్మన్ గా బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలో 26.జనవరి.1950 న అమలులోకి వచ్చిందని చెప్పారు. రాజ్యాంగంఅమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు75 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఈ రాజ్యాంగంద్వారా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పరిపాలనను కొనసాగిస్తున్నా



యని అన్నారు.దేశ ప్రజలందరికి స్వేచ్ఛ సమానత్వంసౌభ్రాతృత్వం రిజర్వేషన్లు వివిధసంక్షేమపథకాలు హక్కులు18 సంవత్సరాలు నిండిన పౌరులకు ఓటుహక్కు తో పాటుప్రతిఒక్క జీవో ఈరాజ్యాంగం ద్వారాకొనసాగిస్తున్నారని చెప్పారు.ప్రపంచ దేశాలు ఈరాజ్యాంగాన్ని ఒప్పుకున్నాయని , భారత దేశానికి దిక్సూచి అనితెలిపారు.నేటి యువత వారిని మహిళలు విద్యార్థులు బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రతో పాటు భారత రాజ్యాంగాన్నిఅధ్యాయనం చేయాలని అన్నారు. మాతా రమాబాయి అంబేద్కర్ ని ఉన్నత చదువులు చదివించిప్రపంచ మేధావిని చేసిన ఘనత ఆమెదే అన్నారు.ఈ కార్యక్ర ౦మంలో అంబేద్కర్ వాది(లాయర్)గోదా భిక్షపతి,ఎమ్మార్పీఎస్ టి ఎస్ జిల్లాఅధ్యక్షుడు ఎలుకటి రాజయ్య,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య,జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల అధ్యక్షుడు రేనుకుంట్ల రాము, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు కోండ్ర సారయ్య,అరకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి

**పార్టీ సభ్యత్వం రద్దు చేసిన మండల పార్టీ.**



**రాయపర్తి ,ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి.:** రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూపార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలో భాగంగా పార్టీ అధిష్టానం మేరకు పార్టీ నుండి బహిస్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బి.అర్.ఏస్. జిల్లా పార్టీ నాయకులు ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, భాషబోయిన సుధాకర్, బండి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక



**మహాముత్తారం,ఫిబ్రవరి 7. ప్రజాజ్యోతి :** మండల పాస్టర్ల నూతన కమిటీ ఎన్నికైంది.గౌరవ అధ్యక్షులు సుందరావు ప్రెసిడెంట్ తిమోతిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పని చేస్తున్న సేవకుల క్షేమాభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు.నూతన కమిటీలో వైస్ ప్రెసిడెంట్ సామ్యూల్ సెక్రటరీ రాజ్ నాయక్ జాయింట్ సెక్రెటరీ అభిషేక్ ట్రెజరర్ క్రీస్తు దాస్ ఈసీ మెంబర్స్ జీవన్ జెకర్యాలు ఎన్నికయ్యారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**మరిపెడ,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)లో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఉదయం ఆలయంలో జరిగింది.ఆలయ శాశ్వత ఛైర్మన్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైస్ చైర్మన్ నూకల అభినవ్ రెడ్డి,ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి,కార్యదర్శి మరియు కోశాధికారి ఉల్లి శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వర్ రావు,వెంపటి, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ,వెంపటి. కృష్ణమూర్తి,మచ్చా వెంకట నర్సయ్య,బోడ రూప్ల నాయక్,వెరమరెడ్డి నర్సింహారెడ్డి,తల్లాడ మురళి,ఉప్పల కృష్ణ మూర్తి,కొంపెల్లి. వేణుగాపాల్ రెడ్డి,గుండగాని బాబురావు,గూడూరు నాగేశ్వర్ రావు,వుల్లి విద్యారాణి,బూరుగు దిలీప్ కుమార్ చే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రామసహాయం సురేందర్ రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామనీ తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం




**మరిపెడ,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల కేంద్రంలోని ఆర్జేఆర్ఎం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి బ్లాక్ స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ ఆఫీసర్ దొడ్డ సైదులు పాల్గొని ప్రారంభించారు.ఈసందర్భంగామాట్లాడుతూ విద్యార్థులు క్రీడారంగంలో అత్యున్నత స్థాయిని చేరుకోవాలంటే మంచి నైపుణ్యం,శారీరక దృఢత్వం కలిగి ఉండాలని వారు అన్నారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ బానోతు లక్పతి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం ఇలాగే ప్రతి సంవత్సరం కూడా వారు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్న నాయక్,యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ రాజేందర్ నాయక్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వీరన్న,దేవేందర్, నరేందర్,సురేష్,రాజా,ఉపేందర్, ప్రియాంక,భార్గవి,అనిత మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..






**ఆత్మకూరు, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ సిఈ సురేష్ కుమార్, ఎస్ఈ మల్లేష్, డీఈఈ మధు కుమార్ సూచించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ, పెంచికలపేట గ్రామాల్లో మంచినీటి బావులు, వాటర్ ట్యాంకులు, చేతిపంపులు, పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన నీరు అందించాలని కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి బావుల్లో బ్లీచింగ్ వేయాలని, ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పనిచేయని చేతి పంపులకు మరమతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్, పంచాయతీ కార్యదర్శులు బుచ్చిరెడ్డి, జితేందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పై ఏసీబీ దాడులు



**-ఏకకాలంలో 4చోట్ల సోదాలు**



**హసన్ పర్తి, ఫిబ్రవరి-07(ప్రజాజ్యోతి):**హనుమకొండ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్(డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ నివాసంలో శుక్రవారం ఏసీబీ దాడులు నిర్వహించారు.ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలునిర్వహించారు. ప్రస్తుతం ఆయన నివాసం ఉంటున్న హనుమకొండ జిల్లా పలివేల్పులలో పాటు హైదరాబాద్,జగిత్యాల,మెదక్ జిల్లాలలో ఆయన బంధువుల ఇండ్లల్నోనూ తనిఖీలు నిర్వహించారు. కాగా ఇప్పటికే పుప్పాల శ్రీనివాస్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి.రవాణా శాఖలో డీటీసీ స్థాయి అధికారిపై ఏసీబీ దాడులు జరగడం రాష్ట్రంలో చర్చనీయాంశం కాగా,రవాణా శాఖలో కలకలం రేపుతుంది.

## క్రీ.శే.కందగట్ల లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన "కూడా చైర్మన్"ఇనగాల



**సంగెం,(ప్రజాజ్యోతి):**గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సంగెం గ్రామ మాజీ సర్పంచ్ నరహరి తల్లి కందగట్ల లక్ష్మి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు,మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్,మునుకుంట్ల కోటేశ్వర్,బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి,సీనియర్ నాయకులు పులి సాంబయ్య,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్,ఆగపాటి రామకృష్ణ,కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల మోహన్,నల్లతీగల రవి,తదితరులు ఉన్నారు

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**




**తొర్రూరు, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి ):** తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఇం టిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్స ల్ టోప్పో ఆర్డిఓ గణేష్ , తహసీల్దార్ శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కేజీబీవీ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి , కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ,హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది అభ్యర్థులు ... 16 సెట్ల నామినేషన్లు



ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం 13 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం నామినేషన్లు వేసిన వారిలో భారతీయ జనతా పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. తక్కిన 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు. వారిలో ఏలే చంద్రమోహన్, ఎస్. సుందర రాజ్, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తం రెడ్డి, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న, జంగిటి కైలాసం, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. పింగిలి శ్రీపాల్ 2 సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారని ఆమె వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు ఉన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలి







అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి

బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీచేయాలి

వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలి

విషయం ముందే ఓటర్లకు తెలపాలి

ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్

పిఒ, ఏపిఒ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం లో పలు సూచనలు

మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఒ,ఏపిఒ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఓ, ఏపీవో, మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు.పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ, ఏపిఓ లుఅవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం 16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు. అలాగే స్టాట్యూరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన సూచించారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ఎల్డిఎం శ్రామిక్, ఎన్నికల శిక్షకులు కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రమ తోటే... సర్వం సాధ్యం





క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు

బోయిన లింగయ్య.. మండల విద్యాశాఖ అధికారి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(ప్రజా జ్యోతి) :** విద్యార్థులు కష్టపడి శ్రమించి చదివినట్లయితే సర్వం సాధ్యంతో పాటు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నేడు సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా చదువును ఇష్టపడి చదివినట్లయితే తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చు అన్నారు . ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో పాటు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని కోరారు. అంతకుముందు విద్యార్థులు వేసిన రాజకీయ నాయకులు. ముఖ్యమంత్రి. ప్రధానమంత్రి. గవర్నర్. రాష్ట్ర కేంద్ర మంత్రులు పాత్ర పోషించడంతోపాటు మెయిన్ రోడ్ పై కార్లతో కాన్వాయ్ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. వారు వేసిన వేషధారణలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ మేరకు ప్రిన్సిపాల్ గా అర్పత్ పాషా. కరస్పాండెంట్ గా శ్రీనివాస్. రాష్ట్రపతిగా గోపగాని పృధ్వి. ఉపరాష్ట్రపతిగా తేజస్విని. ప్రధానమంత్రిగా ఐశ్వర్య. హోం మంత్రిగా విజయ శ్రీ. ఆర్థిక శాఖ మంత్రిగా చందన. ఆరోగ్యశాఖ మంత్రిగా నస్రిన్. విద్యాశాఖ మంత్రిగా ప్రవీణ్. గవర్నర్గా పద్మజ. ఉప ముఖ్యమంత్రిగా అశ్విని. గ్రామీణ శిశు సంక్షేమ మంత్రిగా మేఘన. ఎంపీగా అలేఖ్య. ఎమ్మెల్యేగా సాయిశ్రీ. కలెక్టర్ గా నాగేంద్ర కుమార్,డీఈవోగా శ్వేతా శ్రీ,ఎంఈఓ గా హూద ఆలం, డాక్టర్ గా సిహెచ్ సిరి తో విధులు అంతకుముందు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి భారీ కాన్వాయ్ తో ర్యాలీ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి మల్లయ్య, డైరెక్టర్స్ ఎండి నజీర్,కోట వెంకట గోపాల్, ఉపాధ్యాయులు లింగమూర్తి, సరిత, సురేష్,ఈరోజి,అనిత,ఉమా, సునీత, రాధా, మున్ని, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## కామినేని హాస్పిటల్ వారి ఉచిత దంత వైద్య శిబిరం




**అడ్డగూడూరు ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం కామినేని దంత వైద్య విజ్ఞాన సంస్థ హాస్పిటల్ నార్కెట్ పల్లి వైద్య బృందం వారు ఓపీ కాగితాలను వెల్దేవి గ్రామంలో పేషెంట్లకు అందజేశారు.నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి కామినేని దంత వైద్య విజ్ఞాన సంస్థ ప్రధాన లక్ష్యంగా ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన దంత వైద్య సేవలు అందించడము తో పాటు కామినేని దంత వైద్య విజ్ఞాన సంస్థ యొక్క మల్టీ స్పెషాలిటీ దంత వైద్య ఆసుపత్రి యందు అత్యాధునికమైన పరికరములతో అనుభవిజ్ఞులైన వైద్య నిపునులచే అందించబడును దంత వైద్య బృందం మాట్లాడుతూ.. 8వ తేదీ శనివారం రోజు నార్కెట్ పల్లి లో పళ్ళకు సంబందించిన అన్ని సమస్యలకు ఉచితంగా చూడబడును అని అన్నారు. 1)పిప్పి పళ్ళకు సిమెంటు సిల్వర్ తో నింపుట 2)పిప్పి తో పూర్తిగా పాడైన పళ్ళను తీసివేయకుండా రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఆర్ సి టి ద్వారా శిక్ష చేయుట 3)చిగుళ్ళు వాపు రావటం మరియు రక్తం కారటం పళ్ళ మీద మచ్చలు,గార వంటి సమస్యలకు క్లీనింగ్ మరియు శాస్త్ర చికిత్స బోన్ గ్రాఫ్టింగ్ చికిత్స చేయుట4)ఫ్లోరైడ్ నీళ్ల ద్వారా వచ్చే పంటి మచ్చలు కాస్మోటిక్ ట్రీట్మెంట్ ద్వారా బ్లీచింగ్ ద్వారా మరియు పింగాణి పూత ప్రోక్లిన్ వేనరింగ్ వీటి ద్వారా అందంగా సరి చేయుట 5)వంకర మరియు ఎత్తుపళ్ళకు క్లిప్పులు ద్వారా అందంగా సరి చేయుట, ఆర్థోగ్నతిక్ ఆపరేషన్ ద్వారా వికారమైన దవడ ఎముకలను సరిచేసి ముఖ సౌందర్యం పెంచుట. 6)పళ్ళు లేని చోట వాటి స్థానంలో కొత్త పళ్ళను ఫిక్స్ పళ్ళను అమర్చుట, పూర్తి పళ్ళు సెట్ ను తయారు చేయుట7) ప్రమాదమున విరిగిన దవడ ఎముకలు మరియు ముఖ ఎముకలు పళ్ళు గ్రహణ మొర్రి మరియు అంగిలి వంటి సమస్యలకు శాస్త్ర చికిత్స చేయబడును 8)నోటి మరియు నాలుక క్యాన్సర్లకు శాస్త్రచికిత్స9) గుట్కా పాన్ పరాగ్ మొదలైనవి వాడు వారికి వచ్చు నోటిదంత దవడ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక సలహా మరియు చికిత్స 10) చిన్నపిల్లల దంత సమస్యలన్నిటికీ సలహాలు చికిత్స చేయబడును అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్"ఎం అమూల్య, డాక్టర్' 'ఎన్ ప్రణవ్, డాక్టర్"ఎన్ తేజస్వి, డాక్టర్" సాయి నఫి, డాక్టర్' 'కె తేజస్విని, ,పేషెంట్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ అంటే పేరు కాదు సార్



బ్రిలియంట్ అంటే బ్రాండ్ సర్






**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** హైదరాబాదులో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ఇంగ్లీష్ క్లబ్ యాక్టివిటీలో సత్తా చాటిన కోదాడ బ్రిలియంట్ విద్యార్థులు .ఆనవాయితీగా వస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థల ఇంగ్లీష్ లిటరరీ కాంపిటీషన్ లో కోదాడ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బ్రిలియంట్ ఇది పేరు కాదు బ్రాండ్ ఆల్ రౌండ్ డెవలప్మెంట్ బ్రాండ్... మొత్తం 60 బ్రాంచ్ లకు స్కూల్ లెవెల్ లో జోనల్ లెవెల్ లో అలాగే స్టేట్ లెవల్లో అన్ని విభాగాల్లో పోటీ పడడం జరిగింది విద్యార్థులు తమదైన శైలిలో బ్రిలియంట్ బ్రాండ్ నిరూపించారు. స్టేట్ లెవెల్ లో అన్ని బ్రిలియంట్ బ్రాంచులకు దీటుగా కోదాడ బ్రిలియంట్ విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. మొత్తం బ్రాంచ్లలో కోదాడ బ్రాంచ్ అన్ని విభాగాల్లో 8 బహుమతులను అందుకోవడం జరిగింది .అన్ని విభాగాల్లో రెండవ ప్లేస్ లో బహుమతులను అందుకోవడం గర్వించదగ్గ విషయం అలాగే విద్యార్థులకు సరైన శిక్షణను అందించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది .ఇంతటి ఘన విజయంలో పాత్ర వహించిన విద్యార్థులకు విద్యార్థులు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కోదాడ బ్రిలియన్ బ్రాంచ్ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి ఎస్ ఎన్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించే ప్రత్యేకమైన శైలి ఈ ఇంగ్లీష్ లిటరరీ కాంపిటీషన్. విద్యార్థులు సరైన అవకాశాన్ని అందిపుచ్చుకొని తమదైన శైలిలో అన్ని విభాగాల్లో బహుమతులను సాధించడం మంచి శుభ పరిణామం.. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి





శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి) :** ప్రజలంతా భక్తి మార్గంలో నడవాలని తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సూచించారు. తుంగతుర్తి మండల పరిధిలోని కర్విరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం మరియు శిఖర ప్రతిష్ట మహోత్సవానికి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ మాజీ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ... దైవ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతు ందన్నారు. భగవంతుడి పట్ల నమ్మకం, విశ్వాసాలతోనే భక్తి భావాలు ముక్తి మార్గలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రజలలో భక్తి భావాలు పెంపొందడం వల్ల సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొంటుదని పేర్కొన్నారు. నిత్యం భగవంతుడిని స్మరించుకుంటే ప్రతి ఒక్కరి జీవనం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, గోపాల్ రెడ్డి, తడకమల్ల రవికుమార్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పుల నాగమల్లు యాదవ్, వాస్తు వెంకన్న, వెలుగు వెంకన్న భాస్కర్, సైదులు, రాజశేఖర్, ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం

అభివృద్ధి చెందిన పంబాల, మన్నే కులాలను సీ కేటగిరీలో చేర్చాలి

చట్టసభల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం

ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తూ చట్ట సభల్లో బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల కాలంగా వర్గీకరణకై ఎన్నో పోరాటాలు చేశామని సుప్రీంకోర్టు తీర్పు మేరకు మాదిగల చిరకాల కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహ లతో పాటు ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ, మేడి పాపయ్య మాదిగలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజికంగా విద్యా పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పంబాల, మన్నే కులాలను క్యాటగిరి ఏ నుంచి తొలగించి సీ కేటగిరీలో చేర్చాలని బలహీనులుగా ఉన్న బుడగజంగాలు, డక్కలి కులాలను ఏ క్యాటగిరిలో ఉంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామి, నారకట్ల ప్రసాద్, చిలుకూరు మండల అధ్యక్షులు బొల్లె పోగు కాశయ్య, పిడమర్తి బాబురావు, సోమపొంగు శ్రీను, ఏర్పుల చిన్ని, చంటి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శులకు, దిశా నిర్దేశం చేసిన ఎంపీడీవో భాను ప్రకాష్.





**ప్రజా జ్యోతి, ప్రతినిధి బీర్కూర్, 07 ఫిబ్రవరి.:** బీర్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ,పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి, ఈ సందర్భంగా ఎంపీడీవో భాను ప్రకాష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల L1,L2,వా%3 మరియు కొత్త అప్లికేషన్లను పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేసి ఆన్లైన్ చేయించాలని అన్నారు.వేసవి కాలంలో మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు రాకుండా జగ్రత్తపడాలి అని చూచించారు.జాతీయ నులి పురుగుల దినోత్సవం నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఉదయము,టాక్స్ కలెక్షన్ చేసి ఆన్లైన్ చేయించాలని అన్నారు గ్రామంలో పారిశుద్ధ్యం మరియు త్రాగు నీటి సరఫరా పనితీరు కనబర్చిన పంచాయతీ కార్యదర్శి నీ సన్మానించడం జరిగింది. MLC కోడ్ ఉన్నందున ఫ్లెక్సీ,స్టికర్స్,ఫొటోస్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని పంచాయతీ కార్యదర్శులకు తెలియపరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో,ఎంపీడీఓ భానుప్రకష్,ఎంపీవో,AEEజగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ గుడికి దారిని ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామ ప్రజలు హనుమాన్ గుడి దగ్గరికి వెళ్లేందుకు దారి లేదని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు ఫిర్యాదు చేయగా తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ మొహమ్మద్,సర్వేయర్ కరుణాకర్ తో శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ. పాత వదలపర్తి గ్రామలో గల హనుమాన్ గుడి దగ్గరికి వెళ్లేందుకు మరియు పోచారం ప్రాజెక్ట్ కు పశువులువెళ్లేందుకు దారిని ఏర్పాటు చేశామని పోచారం జలాశయం ముంపు వల్ల పాత వదలపర్తి గ్రామం మునిగిపోవడంతో రైతులు ఈ భూములను వ్యవసాయ పంట పొలాలుగా మార్చి సాగు



చేసుకుంటున్నారు.కాగా జలాశయం శిఖం వరకు దారి లేకపోవడంతో పశువుల మేతకు ఇబ్బంది అవుతుందని,చాలా సంవత్సరాలుగా ఇద్దరు రైతులు 95,96 సర్వే నెంబర్ లోని 0-20 గుంటల భూమిని కబ్జా చేసి దారి లేకుండా చేయడంతో గ్రామస్థుల సమక్షంలో పాత నక్షను అనుసరించి దారి ఉన్న ప్రాంతంను గ్రామస్థుల సమక్షంలో పోలీసుల సహకారంతో దారి ఏర్పాటు చేశారు.ఈ దారిని ఏర్పాటు చేసి పశువుల మేతకు సహకరించినందుకు గ్రామస్థులకు రెవిన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సాయిలు,పోలీసులు చంద్రయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

**– పామేన గ్రామంలో మైసమ్మ, దుర్గమ్మ, సరోజినమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిజెపి నేత రత్నం**

**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ పెద్దలు నాయకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ ఆహ్వానం మేరకు బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరయ్యారు. గ్రామంలో ప్రతిష్టించిన మైసమ్మ, దుర్గమ్మ, సరోజినమ్మ గ్రామ దేవతలకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారతదేశంలో ప్రతి పల్లెలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన అనాదిగా వస్తున్న ఆనవాయితీ అన్నారు. గ్రామంలోని పశు పక్షాదులు గ్రామస్తులపై దేవతల అనుగ్రహం ప్రతిక్షణం ఉండాలని ప్రార్థించానన్నారు. ఈ దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని హిందూ బంధువులు తమ ఆచార సంప్రదాయాలను గౌరవించుకోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం కృష్ణమోహన్ మాట్లాడుతూ.... పార్టీలకు అతీతంగా జరుపుకునే గ్రామ పండుగ అన్నారు. గ్రామదేవతల కరుణకటక్షాలకు గ్రామస్తులు పాత్రులు కావాలని కోరానన్నారు. దేవతలు ప్రజలను సల్లగా చూడాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, వెంకట్రాంరెడ్డి, ఓ బి సి అధ్యక్షుడు కుమార్ గౌడ్, బర్ల కృష్ణ, పెద్దల కృష్ణ, శామ్ రెడ్డి, రాములు, నర్సింలు, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్, విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, సత్తయ్య రాజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రవికుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు,మహిళా చట్టాలపై అవగాహనా సదస్సు




**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శనివారం షీటీం కానిస్టేబుల్ శ్రీనివాస్ సైబర్ నేరాలు,మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, ఫోన్ లో ఓటిపి గూగుల్ పే ఫోన్ పే కే కెవైసి అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే చేసే రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే 100,181,మహిళల హెల్ప్‌లైన్ నెంబర్ 1098లను సంప్రదిస్తే వెంటనే వారి ఇబ్బందులు తొలగించడానికి పోలీసులు కృషి చేస్తారని తెలిపారు.

# మాత రమాబాయి అంబేద్కర్ త్యాగాలు చీరస్మరణీయం

**– ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్**

**– మహిళలు యువతులు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి**

**– చేవెళ్ల మండల అంబేత్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్**



**చేవెళ్ల ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలు, రాజ్యాంగంలో కల్పించిన హక్కులు రిజర్వేషన్లు, మనం అనుభవిస్తున్న ప్రతి ఒక్కదాని వెనుక మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగం ఉందని బేగరీ ప్రభాకర్ సున్నపు ప్రవీణ్ అన్నారు. మాత రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో బాబా సాహెబ్ అంబేద్కర్, పూలే విగ్రహాల ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాత రమాబాయి తన జీవితాన్ని త్యాగం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు వెన్నుదనగా నిలిచిందని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుల కోసం తను పిడకలు కొట్టి అంబేద్కర్ కు డబ్బులు పంపించిందని గుర్తు చేశారా. అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవల్లో రమాబాయి పాత్ర ఏనలేనిది అన్నారు.అంబేద్కర్ చేపట్టిన ఉద్యమాలలో ఎక్కడ ఆటంకాలు కలగకుండా సహకరించిన గొప్ప మహిళ మూర్తి అని కొనియాడారు. నేటి మహిళలు యువతులు రమాబాయి అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా కోశాధికారి ఏంజల వినోద్, నియోజకవర్గ అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, మండల ఉపాధ్యక్షుడు కావలి గణేష్, బేగరీ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామా

**. . . ప్రజలపై కాంగ్రెస్ ది కపట ప్రేమ**

**. . . ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలలో ఓట్ల కోసం పాట్లు**

**. . . మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలి**

**. . . మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి**




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామా అని మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. గద్దెనెక్కగానే మాట మార్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చే ఎన్నికల హామీలు ఒక నాటకమని ఆ పార్టీ నేతలు చెప్పే మాటలు పచ్చి బూటకమని జీవన్ రెడ్డి మండిపడ్డారు.ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలలో ఓట్ల కోసం కాంగ్రెస్ పాట్లు పడుతోందని,మరోమారు ప్రజలను ఏమార్చ దానికి పగటి వేషాలు వేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి గని,దేశానికి పట్టిన శని అని ఆయన అన్నారు. నమ్మి ఓటేసిన చేతినే కాటేసే కాలనాగు కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయలేదని తిరగబడాలని, గ్రామ పొలిమేరలు దాటే వరకూ తరిమి కొట్టాలన్నారు. డిసెంబర్ 9,2023 కు రుణమాఫీ చేస్తామన్నరు చేయలేదని,ఆగస్ట్ 15,2024 వరకు రుణమాఫీ అని చెప్పిన మాట మార్చాడన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మోసాన్ని ఎండగట్టాలి అని ఆయన సకల జనులకు విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఈ హామీలు ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 420 దొంగ హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు. 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామ సభలల్లో హామీల గురించి ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకమని ఆరోపించారు. అందరి జాతకాలు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని, వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ను స్థానిక ఎన్నికల్లో నిలదీయాలన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కామాను చెడిపేసి ఫుల్ స్టాఫ్ ఎందుకు పెట్టారో బీసీ కాంగ్రెస్ నేతలపై తిరగ బడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పోరులో కాంగ్రెస్ జీరో కావడం ఖాయమన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ దండు నీతూకిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు, నగర అధ్యక్షులు సిర్ప రాజు తదితరులున్నారు.

# రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలకు సిద్ధం



**...జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షల రెండవ స్పెల్ శనివారం నుండి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రయోగ పరీక్షలు జరుగుతున్న వెక్టార్ జూనియర్ కళాశాల, ఎస్ ఆర్ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐఈఓ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమరాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు ఆన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు.

# మహిళా సాధికారత కోసం కృషి

**. . . గిరిజన గురుకుల డిగ్రీ విద్యార్థులతో సెమినార్**

**. . . రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మహిళా సాధికారత కోసం విద్యా కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకురానున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ కేఎల్ విశ్వేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆయన నగరంలోని గిరిజ న సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులతో వెబ్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల బొటని లెక్చరర్ ద్యావతి మౌనిక వెబ్ సెషన్ ను ప్రారంభించారు. గిరిజన మహిళల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ నివేదిక రూపకల్పన చేసే పనిలో ఉన్నామని కమిషన్ సభ్యుడు విశ్వేశ్వర రావు ప్రకటించారు. గిరిజన మహిళల్లో ఉన్నత విద్యాభ్యాసం మరింత పెంచేందుకు తీవ్రమైన కృషి చేస్తామని వెల్లడించారు. ఉన్నత విద్య ద్వారా గిరిజన మహిళలకు దక్కుతున్న ఫలాలపై ఆయన వివరణ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలు ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. గురుకులాలను మరింత మెరుగుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అందుకోసం తమ నివేదిక కూడా ప్రామాణికం కాబోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్,అధ్యాపకురాలు మౌనిక,దీపిక,అక్షిత పాల్గొన్నారు.

# ఆయుర్వేద డాక్టర్ కు అంతర్జాతీయ గుర్తింపు




**డాక్టర్ చైతన్య రామారెడ్డి ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** భారత దేశంలో మొట్టమొదటి గా జరిగిన 8వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్ (కాన్ఫరెన్స్) లో కాలేయ వ్యాధులకి సంబంధించి రీసెర్చ్ స్టడీ పైన ప్రొఫెసర్ డా.అస్మిత వేలె డైరెక్టర్ రిసెర్చ్ డీపీయు పూణే, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న రామారెడ్డి ఆయుర్వేద వైద్యురాలు డా.చైతన్య రామవాత్ ఎం డీ ఆయుర్వేదిక్ ఈ యొక్క గుర్తింపు పై ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# స్క్రాప్ షాపులో మంటలు తప్పిన పెను ప్రమాదం





**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి)ఫిబ్రవరి 7,(ప్రజాజ్యోతి):**ఎల్లారెడ్డి పట్టణంలో లక్ష్మి టాకీస్ ఎదురుగా అబ్దుల్లాకు చెందిన స్క్రాఫ్ షాపులో, శుక్రవారం ఉదయం కాటన్ సంచులకు ప్రమాద వశాత్తుగా నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. కాలనీ వాసులు దట్టమైన పొగ రావడం గమనించి వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్క్రాప్ షాపు చుట్టూ ఇండ్లు ఉండటంతో అగ్ని మాపక సిబ్బంది రావడానికి ఏమాత్రం ఆలస్యం చేసిన ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు పేర్కొన్నారు.

# విద్యార్థులు లైబ్రరీలో చదువుట అలవర్చుకోవాలి



**నారాయణఖేడ్:** విద్యార్థులందరూ లైబ్రరీలో మంచి పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని లైబ్రేరియన్ లలి త భాయ్ విద్యార్థులను కోరారు. శుక్ర వారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉదయం ప్రార్థ న సమయం లో స్థానిక గ్రంథాలయ పాలకురాలు లలితాబాయి విచ్చేసి విద్యార్థులకు గ్రంథాలయం ఉపయోగాలు తెలియజేసి, తద్వారా ముఖ్యంగా విద్యార్థులకు చేకూరే ప్రయోజనాలు తెలియజేశారు. 100 రూపాయలు చెల్లించి విద్యార్థులను గ్రంథాలయ సభ్యులుగా చేయమని విన్నవించారు. ఈ పాఠ శాల నుండి సభ్యులుగా చేరిన 25 మంది విద్యార్థులను అభినందించారు. అన ంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం మన్మధ కిశోర్ మాట్లాడుతూ నిత్యం పుస్తక పఠనం ఒక వ్యాపకంగా మార్చుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగుతారన్నారు. ఈ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రాజయ్య తెలుగు లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ సాధించడం తమకు గర్వకారణం అన్నారు. ఇది నిరంతర పుస్తక పఠనం వల్లనే సాధ్యమౌతుం దన్నారు. గ్రంథాలయ పాలకురాలు లలితాబాయి పాఠశాల తరపున ఆత్మీయ సన్మానం చేయడం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన పారిశ్రామిక వేత్త ప్రసాద్ రెడ్డి




**జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )** నియో జకవర్గ మండల కేంద్ర కోహిర్ మండలంలోని చిం తల్ ఘట్ గ్రామంలో ఎస్సీ కాలనీలో పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ నాయ కులు కె. ప్రసాద్ రెడ్డి తన సొంత డబ్బులతో 200 మీటర్ డ్రైనేజీ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లన్న పాటిల్, కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల అధ్యక్షులు పి. రామలింగా రెడ్డి, మాజీ జడ్పీటీసీ జి. రాందాస్, కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐసీడిఎస్ సూపర్వైజర్



**సిర్గాపూర్ ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం నాడు ఐసీడిఎస్ సూపర్వైజార్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల హాజరు పట్టిక, గర్భిణీలకు, తల్లులకు ఆహార పదార్థాల పట్టికను సైతం పరిశీలించారు. సూపర్వైజార్ సుజాత మాట్లాడుతూ... పిల్లలకు అంగన్వాడీ టీచర్ల విద్యబ్యాసం పిల్లలకు ఆట పాటలతో అండించాలన్నారు. పిల్లలకు, గర్భిణీలకు పెట్టె వంటకాలను పర్యీలించారు. ఆయాలను పిల్లల ఇంటికి పంపించి పిల్లలను తీసుకోరావాలన్నారు. పిల్లలను క్రమం తప్పకుండ అంగన్వాడీ కేంద్రాన్ని పంపాలని తల్లులను కోరారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి

**రాయపోల్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి అన్నారు. మండల కేంద్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రతి కాలనీలో సిసి రోడ్డు దాదాపు రూ. 80 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు చేయించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డికి గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున రాయపోల్ అభివృద్ధికి సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక అసెంబ్లీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాగన్న గారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల ఐక్యవేదిక హడక్ కమిటీ ఏర్పాటు

ఏకమై పోరాడుదాం సాధిద్దాం

**జహీరాబాద్, ఫిబ్రవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )**పద్మశాలి భవన్ లో బీసీ తాలూకా కమిటీకి అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేశారు. గత 75 సంవత్సరాల నుండి బీసీల పై పెత్తనం చాలాఇస్తూ రాజకీయంగా కానీ రిజర్వేషన్ల విషయంలో కానీ కొన్ని అగ్రకులాలు మా హక్కులను దోచు కుంటున్నాయి. ఇక పై వాళ్ళ ఆటలు సాగునీయకుండా బీసీలమంతా ఒకటే నీ నాదంతో రాబోయే ఎన్నికల్లో బీసీ బిడ్డకు ఏ ఒక్కరికి అవకాశం వచ్చినా వాడు మన కులస్తుడు అనే విషయం పక్కన పెట్టి వాడు మన బిసి బిడ్డ నే విజయ్ తీరానికి చేర్చడమే మన లక్ష్యం అప్పుడే మనం వేసిన పునాది వెయ్యడమే కాదు మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్య మంత్రి అయ్యే అవకాశం మనకు ఉంది. మన సంకల్పం ఒకటే ఏకమై పోరాడుదాం సాధిద్దాం. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నుండి డాక్టర్ పెద్దగుల్ల నారాయణ, ముదిరాజ్ సంఘం నుండి కొండాపురం నరసింహులు, బీసీ మైనార్టీ సంఘం, నుండి మహమ్మద్ ఇమ్రాన్,, నాయి బ్రాహ్మణ, సంఘం నుండి మంగలి ప్రభు, పద్మశాలి సంఘం నుండి, రాములు నేత,, జంగం సంఘం నుండి విశ్వనాథ్ స్వామి,, వడ్డెర సంఘం నుండి పల్లాపు శేఖర్,, గౌడ సంఘం నుండి, ధనరాజ్ గౌడ్,, విశ్వకర్మ సంఘం నుండి కమ్మరి భాస్కర్, రజక సంఘం నుండి సందీప్,, ఆర్యకటిక సంఘం నుండి వేణు కె.కుమ్మరి సంఘం నుండి రాజు, సాగర సంగం నుండి శంకర్ సాగర, తమ్మలి సంఘం నుండి, నర్సింలు, విశ్వబ్రాహ్మణ సంఘం నుండి



నరసింహ చారి, సిక్ లికర్ సంఘం నుండి సతల్ సింగ్,, వడ్ల సంఘం నుండి వీరేశం, ఆర్య మరాఠీ సంఘం నుండి, బిరాధర్ మరుతి, పూసల సంఘం నుండి గుడ్ల లక్ష్మణ్, కంచర్ల సంఘం నుండి జీవన్ జాన్, యాదవ్ సంగం నుండి, ఎర్ర గొల్ల రాజు, సోషల్ మీడియా కన్వీనర్, విశ్వనాథ్ యాదవ్, మహేష్ ముదిరాజ్, నియామకం అయ్యారు.

# భూములు కొనేటప్పుడు జరా జాగ్రత్త: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి శుక్రవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మండల కేంద్రంలో, మండల పరిధిలో ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమిని, పనికి రాని భూమిని, ప్రాజెక్టులో మునిగి పోయే భూములకు ఉన్న పట్టా పాస్బుక్ ద్వారా మధ్యవర్తులు (దళారులు), గ్రామ మనిషి ఒక టీంగా ఎర్పడుతారు. ఎవరైనా కొనడానికి వచ్చినప్పుడు కొనేవారితో పట్టదారుడు హాస్పిటల్ లో ఉన్నాడని అర్జంట్గా డబ్బులు అవసరం ఉందని అమ్మేస్తున్నట్టు నమ్మిస్తారు. ఆ తర్వాత రోడ్ పక్కన ఉన్న భూమిని చూపించి ఇదే భూమి అమ్మడానికి ఉందని, ఇదే సర్వేనంబర్ అని డమ్మీ సర్వేనంబార్ ను చూపించి నమ్మిస్తారు. పక్క భూమి వాళ్ళను కూడా డమ్మీ వాళ్ళను ఉంచుతారు. సర్వే కూడా చేస్తున్నట్టు నటిస్తారు. హైదరాబాద్, ఇతర జిల్లాల నుండి కొనడానికి వచ్చిన వారిని భూమి రోడ్ పక్కనే ఉంది తక్కువకు ధరకు వస్తుందని చెప్పి అంత డమ్మీ వాళ్ళతో మాట్లడిస్తారు. భూమి యజమానికి డబ్బులు అత్యంత అవసరం ఉందని తొందరగా డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్తారు. ఆ టైమ్ లో భూమి




యజమానిని పరిచయం చెయ్యకుండా డమ్మీ వ్యక్తిని యజమానేనని పరిచయం చేసి అతనికి కొన్ని డబ్బులు ఇచ్చి పంపించేస్తారు. అది నమ్మి కొనేవాళ్ళు వాళ్ళ మాయలో పడి డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని తీరా ప్లేస్ మీదకు వెళ్ళేసరికి నిజమైన భూమి యజమాని ఆ భూమి మాది అని అసలు పట్టదారుడు వస్తాడు. అసలు కొన్న భూమి చూస్తే అది ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో ఉన్న భూమి లేదా గుట్టల మీద పనికి రాని భూమి ఉంటుంది. గతంలో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో ఇలానే జరిగిన కేసు కూడా నమోదయ్యింది. సిర్గాపూర్ మండలంలో ఎవరైనా బయటనుంచి భూమి కొనడానికి వస్తె ఫిజికల్గా ఉన్న భూమి రెవెన్యూ(తహసీల్దార్) కార్యాలయంలో రికార్డులో, మ్యాప్లో కరెక్ట్ ఉందా..? లేదా మధ్యవర్తులను కాకుండా గ్రామంలో వ్యక్తుల ద్వారా తెలుసుకోవాలి, టీ పాన్ కూడా చెక్ చేసుకోవాలన్నారు. చుట్టూ బౌండరీల సర్వే నెంబర్లు కూడా తెలుసుకోవాలన్నారు. అన్ని తెలుసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. అలాగే ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఆన్లైన్లో లోన్స్ ఇస్తామంటే నమ్మొద్దని సూచించారు. వీడియో ఈ కేవైసీ పూర్తి చేస్తే రుణాలు ఇస్తామంటూ మెసేజ్లు వస్తుంటాయని వాటిపట్ల జాగ్రత్త ఉండాలన్నారు. అనవసరమైన యాప్లను డౌన్లోడ్ చేసి సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దని ఎస్సై వెంకట్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా


బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య

**సిద్దిపేట ప్రజాజ్యోతి** :ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, బీజేపీ కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య అన్నారు. గురువారం సాయంత్రం సిద్దిపేట పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉపాధ్యాయుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న వివిధ రకాల ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలను బట్టి సమస్యలు ఉన్నాయని, నూతన పెన్షన్ విధానం తీసుకొచ్చి ఉపాధ్యాయులకు అన్యాయం చేశారని, సమస్యలను పరిష్కరించే మంచి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. బిజెపి, తపస్ బలపరిచిన అభ్యర్థి అయినా తనను గెలిపించాలని, ప్రతి జిల్లాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. బిసి ఉపాధ్యాయ సంఘాలు, మోడల్ స్కూల్స్ సంఘం తనకు పూర్తి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు.




పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి గోదావరి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బలపరిచిన మూడు ఎమ్మెల్సీల అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, బిజెపి నాయకులు గతంలోనే అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పట్టబద్రుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, ప్రతినిధులు శ్రీనాకర్ రెడ్డి, ప్రభాకర్, తిరుపతి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష కొనసాగడం అమానుషం



రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**తొగుట ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి ):** 78 ఏళ్ళ స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష కొనసాగడం అమానుషమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సతీమణి అమ్మ రమాబాయి 127వ జయంతిని సిద్దిపేట ఉపాధ్యాయ భవన్ లో సామాజిక, ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రమాబాయి చిత్ర పటానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళవుతున్న నేటికి దేశంలో కుల దురంహాకార హత్యలు జరగడం క్షమించరానిదన్నారు. నగరంలో దళితులకు ఇంటి అద్దె ఇవ్వకుండా ఇప్పటికీ కుల వివక్ష పాటిస్తున్నారన్నారు. అంబేద్కర్ రమాబాయి లు కొవ్వొత్తిలాగ కరిగిపోయి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు నింపారన్నారు. తన పిల్లలు అనారోగ్యాలకు గురై మరణిస్తున్న కూడా తల్లి రమాబాయి అంబేద్కర్ చదువులకు డబ్బులు ఇచ్చి అంబేద్కర్ ను మహోన్నతంగా నిలబెట్టిన మహాత్యాగి రమాబాయి అని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నేత ఆస లక్ష్మణ్, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, కవి గాయకులు భీమ సేన, సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, మాలమహానాడు నాయకులు పోతుల మోహన్, ఆస బాబు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి పిహెచ్డి స్కాలర్ డాక్టర్ నర్సింలు, జర్నలిస్టు పోతరాజు శంకర్,రాజయ్య,ఎల్లయ్య, రాజు, రాధాకృష్ణ ,రాము తదితరులు పాల్గొన్నారు.

# సహచర్యానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి

డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**రాయపోల్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి :** మాతా రమాబాయి బాబాసాహేబ్ డా. అంబేద్కర్ భార్యగా కేవలం కొందరికే తెలుసు కాని ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన మహోపాధ్యాయురాలు. చదువుకోక పోయిన విద్య యొక్క విలువను ఔపాసన చేసిన మహిళ మాత రమాబాయి 127 వ జయంతిని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అద్వర్యంలో శుక్రవారం గజ్వేల్ ఎస్టీ హస్టల్ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మాత రమాబాయి ఏప్రిల్ 4, 1906 లో డా.అంబేద్కర్ తో వివాహం చేసుకొని 9 ఏళ్ళ వయస్సు నుండే ఈ దేశ తలరాతను మార్చే మహనుబావుడికి చేరవయరన్నారు. ఆమెను డా. అంబేద్కర్ ను గౌరవంగా సాహెబ్ అని, అతడు ఆమెను ఆప్యాయంగా రాముఅని పిలిచేవాడన్నారు.

ఆమెకు 5 గురు సంతానం. యశ్వంత్, గంగాధర్,ఇందు( కూతురు), రాజరత్న. యశ్వంత్ 1977 వరకూ జీవించి ఉండగా మిగిలిన ముగ్గురూ చిన్న వయసులోనే చనిపోవడానికి ప్రధాన కారణం- పేదరికం, ఆకలి, అనారోగ్యమన్నారు. డా. అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత్ తిరిగి వచ్చిన తరువాతే వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడిందన్నారు. ఆమె అనారోగ్యంతో సతమతమౌతున్నా డా.అంబేద్కర్ దాదాపు 10 సం. ఆమెను చూసే తీరిక లేనంత పని, అంతా తన అణగారిన ప్రజల కోసం. వారిని మేల్కొలపడం కోసం. దేశం కోసం .. ఆమెను నిర్లక్ష్యం చేయకతప్పలేదన్నారు. చనిపోయే ముందు సుమారు 6 నెలలు ఆమె మంచం మీదే గడిపి చనిపోయిన ముందు రోజు రాత్రి డా. అంబేద్కర్ ప్రక్కనే ఉండి ఓదార్చే ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదన్నారు. బిడ్డలను అర్ధాకలితో ఉంచుతూ ,ఆమె ఆకలి పడుతున్న రాత్రులు లెక్కలేనన్ని ఉన్నాయి. బిడ్డలు ఒక్కొక్కరూ




అనారోగ్యంతో, పౌష్టికాహారం లోపంతో ప్రాణాలు కోల్పోతున్నా ఆమే మొక్కవోని దీక్షతో ఆమెను ఆమె ఓదార్చుకుంటూ, బాబాసాహెబ్ ను ఓదారుస్తూ అతడి ఉన్నత విద్యకు , సామాజిక ఉద్యమాలకు, రాజకీయ ఉద్యమానికి అందించిన సహకారం అనన్య సామాన్యం. అప్పుడప్పుడు ఆమె కష్టపడి సంపాదించిన సొమ్మును డా. అంబేద్కర్ కు పంపుతూ అతడి ఆశయ సాధనకు ఆటంకం రాకుండా చూసుకోవడం లోనే ఆమె త్యాగం ఉందన్నారు. సాహచర్యానికి నిలు నెత్తి నిదర్శనం రమాబాయి. కలిసి ఉండ లేకపోయినా కలిసి కట్టుగా దేశాన్ని ముందుకు నడిపించిడంలో ఇద్దరిదీ ఒకే రకమైన పాత్ర. అత డి వెనుక ఉన్న ఏకైక అండ ఆమె. డా. అం బేద్కర్ ఏమి సాధించాలని పట్టుదలతో అన్ని త్యాగాలు చేసారో, అన్ని త్యాగాలకూ ఆమె సమిధి గా ఆహుతి అయింది, అతడి త్యాగ ఫలితాలకు సహకరించింది. పేడ పిడకలను చేసి అమ్మి పిల్లలను సాకింది , వంట కూడా పిడకలతోనే చేసేదన్నారు. డా. అంబేద్కర్ 1940లో (1935లో రమాబాయి చనిపోయారు)రాసిన థాట్స్ ఆన్ పాకిస్తాన్ మాతా రమాబాయికి అంకితమిచ్చి ఆమె పట్ల తన ప్రేమను చాటుకున్నాడు. సహృదయరాలని, పరిపక్వత కలిగిన మహోన్నతరాలని, స్వచ్ఛమైన మనస్కురాలని ఆమెను ప్రస్తావించాడు. ఆమె ప్రతీ త్యాగం బాబాసాహెబ్ ద్వారా దేశానికి అంకితమైనది. భారత్ దేశం మదర్ ఇండియా గా కలకాలం గుర్తుండిపోయే వ్యక్తిత్వం మన అమ్మ రమాబాయిదన్నారు. హస్టల్ వార్డన్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యలపై కట్టుబడి ఉంటా...

నామినేషన్ వేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దయ్యాల ఓం ప్రసాద్...

**కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 07 ,(ప్రజాజ్యోతి) :** పట్టభద్రుల సమస్యలపై కట్టుబడి ఉంటానని కరీంనగర్,అదిలాబాద్ నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి దయల ఓం ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్లోని పలువురు పట్టభద్రులతో, మిత్రులతో కలిసి జిల్లా కలెక్టర్ కు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలకై తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. మీ యొక్క అమూల్యమైన మొదటి ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ సమస్యలకు,యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలిపారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు




ప్రజాజ్యోతి
07 Feb 2025 - Page 16
కాలేశ్వరం మట్టి.. ఖాళీ

అవసరాలకు అనుగుణంగా విచ్చలవిడిగా'కాలేశ్వరం మట్టి..ఖాళీ' చేస్తున్నారని గురువారం'ప్రజాజ్యోతి'పత్రికలో వచ్చిన కథనానికి సంబంధిత కాలేశ్వరం అధికారులు స్పందించారు. కాలేశ్వరం EE,AE అధికారుల వివరణప్రభుత్వ మరియు మైనింగ్ అనుమతులు లేకుండా మట్టిని,రాతిని తరలిస్తే తగు చర్యలకు బాధ్యులవుతారని కాలేశ్వరం ఈఈ రవీంద్ర కిషన్, ఏఈ మధులత హెచ్చరించారు. రెడ్డిపల్లిలోని కాలేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ 18 చుట్టుపక్క ప్రాంతాల నుండి రాత్రి,పగలు అనే తేడా లేకుండా అనుమతులు లేని మట్టిని తరలిస్తున్నటువంటి ట్రాక్టర్లను, జెసిబిల ను,సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో అప్పగించి రిమాండ్ విధించబడుతుంది. అనుమతులకు విరుద్ధంగా కాలేశ్వరం మట్టిని తరలిస్తే ట్రాక్టర్లు,లారీలు,జేసిబి యొక్కలైసెన్సు లను స్వాధీనపరచుకుని బయటకి రాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పరికిచెరువును కాపాడుకుందాం.

### చెరువుల పరిరక్షణ కమిటీ





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి ):** జగద్గిరిగుట్ట, కూకట్పల్లి, గాజులరామారం ప్రాంతాలకు విస్తరించి ఉన్న పరికిచెరువు నేడు అన్యాక్రాంతమయితుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, ఒకవేళ కాపాడుకోలేకపోతే గత సంవత్సరం బెంగళూరులో జరిగినటువంటి ఆ నీటి కొరత ఏర్పడి ప్రజలు మంచినీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కాబట్టి గాజులరామారం, కూకట్పల్లి,జగద్గిరిగుట్ట ప్రాంతవాసుల ందరూ ఈ చెరువు పరిరక్షణ కొరకు తమ వంతుగా పాటుపడా లని నేడు మక్దుమ్ నగర్ లో చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. 62 ఎకరాలు,ఉండాల్సిన పరికిచెరువు నేడు కబ్జాలు గురి కావడం వల్ల 10 నుంచి 15 ఎకరాల లోపు మాత్రమే ఉన్నదని ఇప్పటికైనా దీన్ని కాపాడుకో లేకపోతే రానున్న రోజుల్లో సమస్యలు ఏర్పడతాయని కాబట్టి వెంటనే పరికిచెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని కమిటీ భావించింది. మూడు వారాల క్రితం హైడ్రా కమిషనర్ పరికిచెరువుని సందర్శించి పరికిచెరువును కాపాడుతానని గత సమావేశంలో కూడా చెప్పడం జరిగింది కానీ నేడు మళ్లీ భూకబ్జాదారులు పరికిచెరువులో మట్టిని పోసి పుడుస్తున్నారని ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి హైడ్రా కమిషనర్ రంగనాథ్ , అదేవిధంగా ప్రజాదర్బార్ లో కూడా కంప్లైంట్ చేసి పరికిచెరువు కాపాడటం పనిచేస్తామని, దానికి రాజకీయ పార్టీల నాయకులు,పార్టీలకు అతీతంగా నాయకులందరూ కలిసి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉమా మహేష్, సాయి కుమార్ పంతుల, పవన్, జంబు,మోహన్ ప్రభాకర్ పాల్గొన్నారు

## కల్హేర్ యాసంగి 'పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి'.



వ్యవసాయ శాఖ. అధికారి వెంకటేశం.

**కల్హే ర్. 7 ఫిబ్రవరి ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని మండలం కల్హే ర్ లో యాసంగిలో సాగు చేస్తున్న పంటల వివరాలు తప్పని సరిగా రైతులు నమోదు చేసుకోవాలని కల్హేర్ మండల వ్యవసాయ అధికారి వెంకటేశం రైతులకు సూచించారు. కల్హే ర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామంలో వరి జొన్న తదితర పంటల వివరాలు ఆన్లైన్లో పంట సాగు రైతుకు సంబంధించిన వ్యవసాయం చేస్తున్న పంట వివరాలను నమోదు చేశారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణవేణి, రైతులుపరంధాములు,లక్ష్మణ్, రైతుసోదరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎం.ఈ.ఓ. శ్రీనివాస్



**కల్హే ర్. 7. ఫిబ్రవరిట ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మార్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎం.ఈ.ఓ .ఈ శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులు, విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని. ప్రత్యేకంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పట్ల శ్రద్ధ వహించి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక అల్పాహారం పథకాన్ని ఉపయోగించుకొని పదో తరగతి పిల్లలకు మంచి విద్య బోధన అందించాలని ఉపాధ్యా యులకు సూచించారు. పాఠశాల విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసి విద్యార్థులకు రుచి వివరాలను అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ డబ్బుల కోసం అవ్వపై దాడి చేసిన మనుమడు

**-కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు**





**తాండూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :-** ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆసరా పెన్షన్ డబ్బులు తనకు ఇవ్వలేదనే కోపంతో అవ్వపై ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచిన ఘటన కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగోల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన బైరంపల్లి నరేష్ నాన్నమ్మ అయినా వృద్ధురాలు బైరంపల్లి మానెమ్మ వద్దకు శుక్రవారం ఉదయం సమయంలో వెళ్లి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఆసరా పెన్షన్ డబ్బులు తనకు ఇవ్వాలని మారం చేసాడని చెప్పారు. తనకు వచ్చిన ఆసరా పెన్షన్ డబ్బులు ఇవ్వనని తిరస్కరించిన నానమ్మ పై కోపోద్రిక్తుడైన మనవడు నరేష్ ఇంట్లో నుండి ఇనుపరాడు తీసుకొచ్చి తలపై చేతులపై శరీర భాగాలపై ఇష్టం వచ్చినట్లు దాడి చేసి గాయపరచడని ఎస్సై వివరించారు. వృద్ధురాలు మానెమ్మ తల పగిలి రక్తపు గాయమై కింద పడగా గమనించిన చుట్టుపక్కల వారు వచ్చి విడిపించి చూసె సరికి నరేష్ అక్కడినుండి పారిపోయినట్లు చెప్పారు. తన తల్లి భైరంపల్లి మానెమ్మపై సోదరుడి కుమారుడు నరేష్ తీవ్రంగా గాయపరిచారని ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రాణపయస్థితిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులకు వృద్ధురాలి కుమారుడు బైరంపల్లి వెంకటప్ప ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అట్టి విషయాన్ని సీరియస్ గా తీసుకున్న ఎస్సై పరారీలో ఉన్న నిందితుడు నరేష్ ను అదుపులోకి తీసుకొని అటెంప్ట్ మర్డర్ కింద కేసు నమోదు చేసి తాండూర్ లోని మున్సిఫ్ కోర్టులో హాజరు పర్చగ కేసును పరిశీలించిన కోర్టు నిందితుడిని రిమాండ్ కు తరలించేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎస్సై వెల్లడించారు.

## కొంపల్లి దుర్గమ్మ మహంకాళి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి ) :** ఈ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని దుర్గమ్మ ఆలయంలో ఘనంగా నిర్వహించిన దుర్గమ్మ మహాకాళి కళ్యాణోత్సవం వేడుకలలో ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వివేకానంద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొంపల్లి ప్రజల శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భక్తులతో మాట్లాడిన ఆయన, "ఇటువంటి భక్తి కార్యక్రమాలు ప్రజల మనోభావాలకు శక్తినిచ్చేలా, సమాజంలో సానుకూల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మాజి కౌన్సిలర్ జంధా మంజుల కుమార్ గౌడ్, కృష్ణా గౌడ్, లక్ష్మణ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" సెమినార్ -లయోలా అకాడమీలో నిర్వహణ



**హైదరాబాద్, ఆల్వాల్:** వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా గ్రూప్, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" అనే అంశంపై లయోలా అకాడమీలో శుక్రవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ, సమాజ సేవ కోసం అధికారాలను వినియోగించుకునే సివిల్ సర్వెంట్ పాత్రను వివరించారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని చేరుకోవడంలో నిబద్ధత, పట్టుదల, సేవా దృక్పథం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. రోడ్డు రవాణా సదుపాయం లేని గ్రామానికి వంతెన నిర్మించిన ఐఏఎస్ అధికారి రేవు ముత్యాల రాజు సేవా భావానికి ఉదాహరణగా పేర్కొన్నారు.

21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, యూపీఎస్సీ పరీక్ష విధానం గురించి వివరిస్తూ, సివిల్స్ విజయం ఐఐటీల్లో చదివిన విద్యార్థులకే పరిమితం కాకుండా, అన్ని విద్యా నేపథ్యాల నుండి వచ్చిన వారికి సాధ్యమే అని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, మౌలిక కాన్సెప్ట్లపై పట్టు ఉంటే ఏ విద్యార్థి అయినా సివిల్స్లో రాణించగలరని చెప్పారు. ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ బృందం రచించిన సివిల్ సర్వీసెస్ పుస్తకాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ N.B. బాబు S.J ఆవిష్కరించారు. సదస్సులో విద్యార్థి వ్యవహారాల డీన్ శ్రీ సరశ్చంద్ర, డాక్టర్ పి. సాయి మమత (విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త), శ్రీమతి భారతి (అసిస్టెంట్ ప్రొఫెసర్, మాస్ మీడియా) తో పాటు అధ్యాపకులు డాక్టర్ భవానీ, డాక్టర్ షఫీక్ అహ్మద్ పాల్గొన్నారు. వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా తరపున శ్రీ గిరి ప్రకాష్, శ్రీ గణేష్ హాజరయ్యారు.

## పల్లెల్లో సక్సెస్ గా ఏడ్ల వ్యాపారం

-నెల రోజులుగా చంద్రవంచలో మకాం

-రూ 1లక్ష 60 వేల డిమాండ్ పలుకుతున్న జోడెడ్లు


-17 ఏండ్లగా ఇదే వ్యాపారం నిర్వాహకుడు రఫీ





**తాండూర్ ఫిబ్రవరి 7ప్రజా జ్యోతి :-**వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రానికి చెందిన రఫీ గత పదిహేడేండ్లుగా ఎడ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నాడు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో ఎడ్లను విక్రయిస్తు తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు . రైతులకు ఎంతో ఇష్టమైన ఎడ్లను అందుబాటులో ఉంచి విక్రయాలు జరుపుకోవడంతో ఎలాంటి మోసాలకు గురి కాకుండా సాధారణమైన ఎడ్లు లభించడం సంతోషాన్నిస్తుందని రైతులు సైతం చెబుతున్నారు . ప్రధాన నగరాలలో ఏర్పాటుచేసె అంగడి బజార్లో ఎడ్లను విక్రయిస్తూ గ్రామీణ ప్రాంతాలలో రైతులకు అందుబాటులో ఉంటున్నానని చెప్పాడు.ఒక్కో ఎద్దుకు సాధారణంగా లక్ష యాభై వేలు కూడ ఉన్నట్లు చెప్పాడు. మహారాష్ట్ర అలీ మార్కెట్ నుంచి మంచి మేలు రకమైన జాతికి చెందిన ఎడ్లను కొనుగోలు చేసి వ్యవసాయ రైతులకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండు ఎడ్ల ధర వచ్చేసి రూ 1 లక్ష 50 వేల నుండి రెండు లక్షల 20వేల విలువ చేసే ఎడ్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంతోమంది రైతులు జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి ఎడ్లను కొనుగోలు చేసేందుకు ఇక్కడికి వస్తున్నారని నిర్వాకుడు రఫీ వెల్లడించారు. పల్లెటూరిలో ఈ చిన్నపాటి ఎడ్ల బజార్ ఎంతో ఆహ్లాదకరంగా మారింది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం





**-ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి**

**తాండూర్ ఫిబ్రవరి 7ప్రజా జ్యోతి:-** విద్యాశాఖ సూచించిన విధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని పాఠశాలప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి చెప్పారు. శుక్రవారం రోజు తాండూర్ మండలం చంద్రవంచ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రణాళిక ఉంటుందన్నారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతుపాఠశాలలో విద్యార్థులకుచదువుతోపాటు పౌష్టికాహారాన్నిఅందించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుందన్నారు.

## విశ్వవ్యాప్తంగా ప్రతిభ చాటుతున్న నారాయణ విద్యార్థులు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 07 ( ప్రజా జ్యోతి)** నారాయణ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ నారాయణ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేస్తున్నారు. 2024 లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్ పోటీ పరీక్షలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించగా అందులో బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా, ఇండోనేషియా, పాకిస్తాన్, పేరూ, రొమేనియా, టర్కీ, యునైటెడ్ స్టేట్స్ వంటి 11 దేశాలకు చెందిన 9,028 మంది విద్యార్థులు పాల్గొనేందుకు 1641 ఎంట్రీలతో రావడం జరిగింది. ఈ పోటీల్లో సృజనాత్మకత వినూత్న పని ఎన్ఎస్ఎస్ ( నాసా) ప్రాజెక్టులో హయత్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ 8వ తరగతి లార్జ్ గ్రూప్ విద్యార్థులు డి, లక్ష్మీ ప్రణతి, బి. చైత్ర, ఎస్. హర్షిత్, జి.రిషి వర్ధన్, సాక్ష్యం సింగ్, వి. చంద్రబోస్, జి. గౌతమ్ రెడ్డి,జె. సాయి చరణ్,స్వాస్థ్య ప్రాజెక్టు పేరుతో, డి లక్ష్మీ ప్రణతి అంతరిక్ష పోషణ్ అనే ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకుగాను నారాయణ పాఠశాల విద్యార్థులకు 2024 లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్ డిజైన్ పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా అత్యద్భుత ప్రతిభ చాటిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను హయత్ నగర్ నారాయణ పాఠశాల ఏజీఎం రవీంద్రబాబు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ దాగి ఉంటుందని, వారి నైపుణ్యాన్ని బయటకి తీస్తే వారు ప్రతిభావంతులుగా మారుతారని నారాయణ పాఠశాలల విద్యా సంస్థ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల హయత్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, అకాడమిక్ డీన్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్బంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ లోని పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ సభ్యుల ఆహ్వాన ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో మరియు సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోబ్బా రంగ రావు మాజీ కౌన్సిలర్, గోపాల్ రెడ్డి, ప్రసాద్, చారి, సీతారామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరణ్ , చారి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం ఇంచార్జి కొలన్ హన్మంత్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి ):** త్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసి రెడ్డి బల్ రెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. లిరూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంర్ఫ్ - లోక్ మంజూరి పత్రాలను కేసి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో న్. ఎం. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, న్. స్. యూ. ఐ నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి ) :**దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్స రెడ్డి శ్రీనివాస రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



ఈరోజు పెద్ద అంబర్పేట్ నిధి కన్వెన్షన్ హాల్లో టీజీవో రాష్ట్ర కోశాధికారి శ్రీ మందాడి ఉపేందర్ రెడ్డి గారి కుమార్తె వివాహము హాజరై వధూవరులను ఆశీర్వదించి. టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. శ్యామ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు M.B. కృష్ణ యాదవ్ కార్యదర్శి ఖాదర్. సిటీ అధ్యక్షులు వెంకట్ నిరంజన్ రెడ్డి కేంద్ర సంఘ నాయకురాలు దీపా రెడ్డి. శిరీష రెడ్డి డాక్టర్ నవీన్ జ్యోతి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు


## అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ"



**చొప్పదండి ,ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్యపల్లి అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ వెంకటస్వామి మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ ఏ నారాయణరెడ్డి, ఏఎన్ఎం అరుణ, ఆశ కార్యకర్త మంజుల, అంగన్వాడి టీచర్ కడారి సరోజన, తేజస్విని, అఖిల, మానస, బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరిమిత సీట్ల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి





**చొప్పదండి, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం లో 9వ తరగతి,11వ తరగతిలో పరిమిత సీట్లకై శనివారం నిర్వహించే ప్రవేశ పరీక్ష కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ మంగతాయారు తెలిపారు. కరీంనగర్ పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.9వ తరగతిలో ప్రవేశానికి గాను 1340 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 11వ తరగతి లో ప్రవేశానికి 1278 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు.ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రతి ఒక్కరు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందని, హాల్ టికెట్ లేకుంటే పరీక్ష రాయుటకు అనుమతించబడరని పేర్కొన్నారు.అలాగే హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు ప్రూఫ్ ను తీసుకు రావాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులందరూ తప్పనిసరిగా 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రాగలరని, లేటుగా వచ్చిన వారిని పరీక్ష రాయుటకు అనుమతించరని తెలిపారు.

## ఓసిపి5 తనిఖీ చేసిన సేఫ్టీ జీఎం



**గోదావరిఖని , ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్పోరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ ఆర్.జి 1 జిడికె ఓసీపి5ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.శుక్రవారం నైట్ షిఫ్ట్ లో తనిఖీ చేసి రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు.ఈ సందర్బంగా ఉపరితల గనికి సంబందించిన వ్యూ పాయింట్ వద్ద మ్యాప్ లను పరిశీలించారు.డంప్ యార్డు డంప్ ఎడ్జ్ బెర్మ్ లు టైర్ కన్నా ఎత్తుగా ఉండాలని సూచించారు.రక్షణ పట్ల చేపట్టాల్సిన ప్రణాళికల పై తగిన సలహాలు,సూచనలు అందజేశారు.జీ.డి.కే వైసిపి5 కోల్ బెంచ్ లు,ఫైర్ ఫైటింగ్ విధానం పై చర్చించారు.పని ప్రదేశాలలో తప్పని సరిగా రక్షణతో విధులు నిర్వహించాలని,ప్రతి ఒక్క ఉద్యోగి తప్పని సరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించేలా చూడాలని,రక్షణ పట్ల ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టి జిఎం కే.హెచ్.ఎన్.గుప్తా,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్,ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్,షిఫ్టు ఇంచార్జిలు జి.రమేష్,ఎన్.సంతోష్ పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07, (ప్రజా జ్యోతి) :** కరీంనగర్,అదిలాబాద్ నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాశక్తి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి, నామినేషన్ కు బయలు దేరారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి,సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేశారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు. ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానని తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొనియాడారు. పార్టీ పథకాలతోపాటుగా నరేంద్రుడి నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు,సన్నిహితులు పాల్గొన్నారు.

## ఎల్పీ న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎల్పీ న్యూస్ నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్పీ న్యూస్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రాజకీయాలకతీతంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ఎల్పీ న్యూస్ ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు దీకొండ మురళి, జోరిగే శ్రీనివాస్, తరి రాజశేఖర్, ఓంకారి శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, గట్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ కౌన్సిలర్ ఎనుగందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు గుండవేణి ప్రణయ్, దీపక్, రాకేష్, రాహుల్, శివ పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న వీఆర్ఏ వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ఆర్డీవోకు వినతిపత్రం.



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి):** గత కొంతకాలంగా 81 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు ఎండింగ్ లో ఉన్న వారసత్వ ఉద్యోగాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ వారసత్వ శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వీఆర్ఏ వారసత్వ ఉద్యోగాలు కల్పించక కాలయాపన చేస్తున్నారని తద్వారా మేము ఎంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వారసత్వ ఉద్యోగాలను ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. 19 నెలలుగా పెండింగ్లో ఉన్న వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని మంత్రులతోపాటు సంబంధిత అధికారులను కలిపే విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలు కావస్తున్న సమస్యలు పట్టించుకోకపోగా ఆందోళన చేత అక్రమ అరెస్టులు చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా వీఆర్ఏ వారసత్వ ఉద్యోగాలు కల్పించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ రవి సాగర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం





**జమ్మికుంట, ఫిబ్రవరి07, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని సువర్ణ పక్షన్ హాల్ లో కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని, మంచి భవిషత్తుకు పునాధులు వేసుకోవాలని, బాగా చదువుకున్నవారికి భవిష్యత్ లో మంచి అవకాశాలు వచ్చి ఉన్నత హోదాల్లో ఉంటారని తెలిపారు.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతే మార్కులు పెరుగుతాయని తెలిపారు.. గత సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఎంపిసి మొదటి సంవత్సరం లో అఫ్రీన్ సుల్తానా 470 మార్కులకు గాను 465, బిపిసి మొదటి సంవత్సరం లో సామరీన్ 440 మార్కులకు గాను 437 మార్కులు, సీఈసి మొదటి సంవత్సరం లో సిరిచందన 500మార్కులకు 484 సాధించిన విద్యార్థులకు కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ సుధాకర్ రావు బహుమతి ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు, శ్రీనివాసరావు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి..

విద్యావంతుల, పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతా..
సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా....

పట్టభద్రులను బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయి..

నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసిన నష్టాన్ని పట్టభద్రులు గుర్తుపెట్టుకోవాలి..

బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి....



**కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి అంజిరెడ్డి శుక్రవారంరోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రులు గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రులను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంతులైన ఓటర్లకే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏడాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ , నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని , నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టబద్రులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులకు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి , బిజెపికి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యావంతుల, పట్టభద్రుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని , బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించి అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ నాంపల్లి శ్రీనివాస్, వైద రామానుజ, గాజుల స్వప్న, మామిడి చైతన్య , నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ ,రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే న్యాయవాదుల సమస్యల పరిష్కారం





అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కు కృషి
పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణం లో పలువురు పట్టభద్రులను న్యాయవాదులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు... తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు వెళ్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు... నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని.. వాటన్నిటిని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు.. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని గుర్తు చేశారు.. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు..

## కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ను కలిసిన టీ.ఎస్.జె.యు నియోజకవర్గ కమిటీ..



**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** కోరుట్ల నియోజకవర్గం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్( టీ.ఎస్.జె.యు ) కమిటీ సభ్యులు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ (బి.ఆర్.ఎస్ )ను మర్యాద పూర్వకంగా శుక్రవారం కలవడం జరిగినది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్ట్ లు అని కొనియాడారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీ.ఎస్.జె.యు ) కోరుట్ల నియోజకవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు దీకొండ మురళి, అధ్యక్షుడు జోరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తరి రాజశేఖర్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, ఈసీ మెంబర్ గట్ల శ్రీనివాస్ ,లను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ కౌన్సిలర్ ఎనుగందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి, బి.అర్.ఎస్ నాయకులు గుండవేణి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ

భారీగా తరలి వచ్చిన పట్టభద్రులు

ఒగ్గు డోలు నృత్యాలు, డప్పు చప్పులతో ర్యాలీగా కలెక్టరేట్ వరకు వచ్చిన ప్రసన్న హరికృష్ణ

ర్యాలీ పొడవున నీరాజనం పలికిన గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులు

హరికృష్ణకు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్

స్వచ్ఛందంగా వచ్చిన 5 వేల పట్టభద్రులు,అభిమానులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ

ప్రశ్నించే గొంతుకగా పట్టభద్రుల,నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపేందుకే రాజకీయాల్లోకి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ ,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలిరాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఒగ్గుడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్ , తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు.నామినేషన్ వేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్ వద్ద విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడకుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు.విద్యావ్యాపారం చేసే వ్యక్తులు, ఊసరవెల్లి రంగులు మార్చినట్టు,తోడేలు జింక చర్మం కప్పుకున్నట్లుగా రాజకీయాల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ది చెప్పాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజుల్లో నయా పైసాకూడా తగ్గించలేని వారు ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేస్తామని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని ఉత్తర కుమారుడిలా ప్రగాల్భలు పలుకుతున్నారని ఆయన ఏద్దేవా చేసారు. ఐఐటి, నీట్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్య అందిస్తున్నమని విద్యార్థుల, వారి తల్లిదండ్రులను పీడించి వేలాధి కోట్ల రూపాయలు ఆస్తులు, బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు కట్టిన వ్యక్తులు ఇప్పుడు వాటిని కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వాస్తవాలు గమనించాలన్నారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కరానికి నిత్యం పోరాటం చేయడానికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు.మీరు ఇస్తున్న ప్రోత్సాహం నేను ఎన్నటికి మరిచి పోను, మీలో ఒక్కడిగా మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పట్టభద్రులకు, నిరుద్యోగులకు మాటిచ్చారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు,ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.

# వందేళ్ళ ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట.

## హాజరైన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా.

**సత్తుపల్లి ఫిబ్రవరి7 ప్రజా జ్యోతి. :** వందేళ్ళ చరిత్ర కలిగిన అయ్యగారిపేట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునఃప్రతిష్ట శుక్రవారం అంగరంగ వైభవంగా సాగింది. వేదమంత్రోచ్చరణల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ట, మూల విరాట్ విగ్రహాల గర్భగుడిలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు లు ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. వేల మంది భక్తులతో ఆలయం కిటికీటలాడిపోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత చరిత్ర కలిగిన దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవడం ఎంతో పుణ్యమని, ఆ భగవంతుని ఆశీస్సులు అందరు పై మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు శివవేణు,గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, బొంతు చంద్రశేఖర్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, కమల్ పాషా, గండ్ర విజయసారధి రెడ్డి, మట్టా



చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ, యునిస్, కొప్పుల నరేందర్ రెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు,భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మామిడి తోట సాగు చేసే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి అపర్ణ

**పాలేరు ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గంలోనికూసుమంచి డివిజన్ పరిధిలో మామిడి పంట 2448 ఎకరాలలో మామిడి పంట సాగు చేస్తున్నట్లు పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి. అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం వివిధ గ్రామాలలో మామిడి సాగు చేస్తున్న పంటలను పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూప్రస్తుతం మామిడి పూత నుండి పిందె దశలో ఉన్నది. ఈ సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. 1.పూత నుండి పిందె దశలో ఉన్నటువంటి తోటలలో నీటి యాజమాన్యం చాలా కీలకం. నీటిని తక్కువ మోతదులో ఇవ్వాలి, ఎక్కువ ఇచ్చినట్లాయితే తామర పురుగులు, తేనె మంచు పురుగులు బూడిద తెగులు సమస్యలు పెరుగుతాయి ఆమె తెలిపారు. 2.కావున 8-15 రోజుల



వ్యవదిలలో భూములని పట్టి ఇచ్చుకోవాలి. 3.ఈ సమయం లో వచ్చు పైన తెలిపిన ప్రధాన చీడ తెగుళ్ల నివారణకు 500 లీటర్ నీటిలో ఇమిడాక్లోప్రిడ్ ఫిప్రొనెల్ (పోలీసు etc)ఏ100 గ్రాములు ం ఏమమేక్టిన్ బెంజోయేట్ ఏ250 గ్రాములు ంమరినో ఏ1లీటర్ ంబోరన్ 20ఏ500గ్రాములు ంహేక్సాకోనాజోలు ఏ1లీటర్ కలిపి చెట్టు అంతా తడిచే విధంగా ఒక్క పిచికారీ చేసుకున్నట్లయితే అన్ని రకాల తెగుళ్ళు పురుగుల బెడద తగ్గుతుంది. పిందెలు రాకుండా నీటి తడులు.మామిడి లో ఏర్పడిన పిందెలు రాలిపోవడం పెద్ద సమస్య. నీటి ఎద్దడి, హార్మోనులు పోషకలోపాలు వల్ల జరుగుతాయి. పిందెలు ఏర్పడే దశలో తిరిగి 15-20రోజుల వ్యవదిలో నీటి అవకాశమున్న చోట 2-3 నీటి తడులు ఇవ్వడం మంచి ఫలితాలిస్తాయి. దీని వలన పిందెలు రాలడం తగ్గడమే కాకుండా కాయ నాణ్యత కూడా పెరుగుతుంది. నాణ్యమైన కాయల కోసం ఎరువుల వాడకం పిందెలు ఏర్పడి పెరిగే దశలో చెట్ల సైజును బట్టి 50-100 గ్రాముల యూరియా, 500-1000 గ్రాముల పోటాష్ ఎరువులను 2 కిలోల వేపపిండితో కలిపి ప్రతి చెట్టుకు వేసుకోవడం వల్ల కాయలు మంచి సైజు లో వచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి. కావున మామిడి రైతులు పైన తెలిపిన విధంగా సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమె తెలిపారు.

## లైవ్ ఆధ్వర్యంలో తహసిల్దార్, ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత.





సెవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి.
లైవ్ భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలునాయక్.


**కారేపల్లి, ఫిబ్రవరి 07,ప్రజా జ్యోతి:** బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించాలని శుక్రవారం తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్ కు శుక్రవారం లంబాడి ఐక్యవేదిక (లైవ్) భద్రాద్రి జోనల్ (భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం) జిలాల్ల ఇన్చార్జి బాలునాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ దేశ జనాభాలో 14 కోట్ల మంది ఉన్న బంజారాలు తెలంగాణలో కన్నుల పండుగగా ఈ వేడుక నిర్వహిస్తామన్నారు. బంజారాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సెలవును అధికారికంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిక్కుల ఆరాధ్యదైవమైన గురునానక్ జయంతి, మహమ్మద్ ప్రవక్త జయంతిని ఇచ్చే సెలవుల్లో దీనికి సైతం చేర్చాలన్నారు. రాష్ట్రంలో 12 శాతం (40 లక్షల) జనాభా ఉండటంతో ప్రతి గ్రామంలో భోగ్ బండారో వేడుకను ఐక్యంగా కలిసి వైభవంగా నిర్వహించాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతా ధికారులకు వివరిస్తానని తాహసిల్దార్, ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బానోతు రాములు నాయక్, భూక్య సక్రియ నాయక్, ఆంగోత్ రవి (ఠాగూర్), భూక్య రంజిత్ నాయక్, వాంకుడోత్ రమేష్ నాయక్, బానోత్ శంకర్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నాయకులు భుక్య రమేష్, హాట్కర్ రాంబాబు, బానోత్ ప్రేమ్ నాయక్, అంగోత్ కుమార్, జగన్, చంటి, మోహన్, ఇంద్రజిత్ పాల్గొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలోయోగా శిక్షణ .

### మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత పెరుగుతుంది ట్రైనర్ ప్రమీల

**జూలూరుపాడు, ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి ) :**మండల కేంద్రంలో పాపకొల్లు రోడ్ లోగల సాయి ఎక్స్ లెంట్ స్కూల్ నందు శుక్రవారం ఆయుష్ వారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ యోగ ట్రైనర్ ప్రమీల మాట్లాడుతూ పిల్లలు మరియు పెద్దలు ప్రతిరోజు యోగా చేయడం వల్ల మెరుగైన ఏకాగ్రత ఏర్పడుతుందని అన్నారు. ధ్యానం వలన మానసిక ఒత్తిడి తగ్గటంతో పాటు ప్రశాంతంగా ఉండడానికి సహాయ పడుతుందని తెలిపారు. అదే విధంగా మానసిక దృఢత్వానికి, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా రోజువారి యోగా వలన మెదడు పనితీరు మెరుగుపడుతుందని, రక్త రక్తపోటు తగ్గటం, ఊపిరితిత్తులు సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. యోగా మానసిక ఆందోళనను తగ్గించడంతోపాటు దీర్ఘకాలిక వెన్నునొప్పిని తగ్గిస్తుందని, మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెరను తగ్గిస్తుందని తెలిపారు. బరువు తగ్గడం, గుండెజబ్బుల ప్రమాదాన్ని కూడా





తగ్గించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి తరానికి యోగా ఎంతో అవసరం అన్నారు. యాంత్రిక జీవితంలాగా ప్రతి విద్యార్థిపై చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, దీంతో చిన్నతనం నుంచే గ్యాస్ ట్రబుల్, అనారోగ్య సమస్యలకు ఎక్కువ గురవుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని యోగా కార్యక్రమాలు సాయి ఎక్స్ లెంట్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# టియుసిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:**ఈనెల 16న కొత్తగూడెం ఉర్దూ ఘర్ లో జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా, ఏరియా కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి,మల్లెల వెంకటేశ్వర్లు లు కోరారు. శుక్రవారం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లను మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల జీతాన్ని ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచినా కానీ పారిశుద్ధ కార్మికులకు జీతాలు పెంచకపోవడం సరికాదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం, మునిసిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు




కార్మికులను విభజించారని, వంచించారని ఆరోపించారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టియుసిఐ ఇల్లందు ఏరియా నాయకులు మాట్ల శ్రీను, బోయపొత్తుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ రాష్ట్ర నాయకులు కుమార్, భూలక్ష్మి, సంధ్య, భాగ్యమ్మ, శైలజ, శ్రీధర్, రవి, ఎండి రఫీ, రాజేష్, రాజమ్మ, రమ పుష్ప, స్వప్న, మల్లయ్య మహేష్, శంకర్ నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

## కోటిలింగాల జాతర సందర్భంగా దుకాణాలకు వేలం పాటలు.

**కారేపల్లి,ఫిబ్రవరి 07, ప్రజా జ్యోతి:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేదీ నుండి జరిగే కోటిలింగాల జాతరలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఈనెల 9న వేలంపాటలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కోటిలింగాల జాతర మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మూడు రోజులపాటు ఘనంగా జరగనుంది.ఈ జాతరలో కొబ్బరికాయలు,లడ్డు,కొబ్బరి చిప్పలు,ఇతర వ్యాపారాలు నిర్వహించుకునేందుకు 9వ తేదీ ఉదయం 10 గంటలకు ఆలయంలో వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని,ఆసక్తి ఉన్న వ్యాపారులు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

# సిఐటియు పోరాటంతో పెరిగిన బజారు హమాలీల కూలి రేట్లు

### -పోరాటంతో 25 శాతం పెరిగిన కూలి రేట్లు

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి ):** సిఐటియు పోరాటంతో బజారు హమాలీల కూలి రేట్లు 25 శాతం పెరిగాయని, కార్మిక జెండా అండతో మరోసారి కార్మికులు విజయం సాధించారు అని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ కూలి రేట్లు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సమ్మె బాట పట్టిన బజారు హమాలీలు విజయం సాధించి ప్రస్తుత కూలి పై 25% రేట్లను సాధించుకున్నారని, భద్రాచలం పట్టణంలోని బజారు హమాలీలు రెండు రోజుల పాటు సమ్మె బాటపట్టగా శుక్రవారం సిఐటియు నాయకత్వంలో వర్తక సంఘం చర్చలు జరిపి ప్రస్తుత రేట్లపై 25 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది అని,కార్మికుల కష్టాలను అర్థం చేసుకున్న వర్తక సంఘం వ్యాపారులు సానుకూల



వాతావరణంలో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచడం అభినందనీయమని అన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంటు గడువు పూర్తి కావడంతో చాంబర్ ఆఫ్ కామర్స్ కి నోటీస్ ఇచ్చి రేట్ల కోసం కార్మికుల సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల అనుగుణంగా కూలీ రేట్లు లేకపోవడంతో కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలితో పూట గడవని కార్మికులు అనారోగ్య బారిన పడితే ఆదుకునే వారే ఉండటం లేదని అన్నారు. బజారు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు స్పందించి బజారు హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలీ కార్మికుల పట్ల వర్తక సంఘం వ్యాపారులు కూడా సానుకూలంగా ఉండాలని కార్మికుల బాధలు కష్టాలను అర్థం చేసుకోవాలని కోరారు ఈ చర్చలలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగని బ్రహ్మాచారి, సిఐటియు నాయకులు బందారు శరత్ బాబు, నేకరికంటి నాగరాజు, ఛాంబర్ అఫ్ కామర్స్ బాధ్యులు చారగుండ్ల దేవి ప్రసాద్, కంభంపాటి సురేష్ బచ్చు శ్రీనివాస్, చారుగుండ్ల శ్రీనివాస్,ఆకుల శ్రీను కార్మికులు అంబటి అర్జున్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## హారిక చికెన్ సెంటర్ లో అరుదైన లవ్ బర్డ్స్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బ్యాంక్ కాలనీ టిడిపి సెంటర్ దగ్గర్లో హారిక చికెన్ సెంటర్ లో అరుదైన లవ్ బర్డ్స్, హంసలను హారిక హెూటల్ మేనేజ్మెంట్ ఏనుగు తల నరేష్ పక్షులపై ప్రేమ , అభిమానం ఉండటం వలన తన చికెన్ సెంటర్లో ఎంతో ఆప్యాయతగా ముద్దుగా పెంచుతూ ప్రత్యేకమైన పంజరంలో ఉంచి వాటిని ఎంతో శ్రద్ధ చూపుతాడు. నరేష్ కి టైం దొరికినప్పుడల్లా చికెన్ సెంటర్ కి వచ్చి వాటిని చూసుకుంటూ చాలా సంతోషంతో ఆనందిస్తూ ఉంటారు. చికెన్ సెంటర్ కి వచ్చిన ప్రతి వ్యక్తి ఆ లవ్ బర్డ్స్, హంసలని చూసి చాలా సంతోషంతో ఆనందంతో చూస్తూ హారిక హెూటల్ మేనేజ్మెంట్ నరేష్ ని మీకు పక్షులపై ఉన్న అభిమానం బాగుందని అభినందిస్తున్నారు.

## గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** ఈనెల 9న ఖమ్మంలో జరగనున్న గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎల్. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ఖమ్మంలో కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలకు హాజరయ్యే గ్రామీణ వైద్యులు తప్పనిసరిగా తెల్ల షర్టు వేసుకొని రావాలని సూచించారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రాను న్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మహాసభల అనంతరం గ్రామీణ వైద్యుల సంక్షే మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన శిబిరము




**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి ):**హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో భద్రాచలంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్యామ్ కుమార్ వయోవృద్ధులకు సైబర్ నేరాలు, నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల యొక్క సైబర్ నేరాలు వాటి రకాలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆన్‌లైన్ భద్రత కోసం ఉత్తమ పద్ధతులు, ఆర్థిక భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆన్ లైన్ లో మోసానికి గురిఐనవారు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం శాఖ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ నిర్వహించిన అవగాహన కార్యక్రమం వయోవృద్ధులకి ఎంతో ఉపయోగకరం అని అలాగే భద్రాచలం పట్టణంలో ఈ మధ్య జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ గురించి సభ్యులకి తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలని నిర్వహించడం వలన వృద్ధులు సైబర్ నేరాలకు గురికాకుండా ఉంటారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేవీస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, మాదిరెడ్డి రామ్మోహనరావు,జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ,ముత్తయ్య. పంపన సత్యనారాయణ వీరభద్రరావు, ఐలయ్య. అక్కయ్య. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు పోరాటంతో పెరిగిన బజారు హమాలీల కూలి రేట్లు

### - పోరాటంతో 25 శాతం పెరిగిన కూలి రేట్లు



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 7(ప్రజా జ్యోతి ) :** సిఐటియు పోరాటంతో బజారు హమాలీల కూలి రేట్లు 25 శాతం పెరిగాయని, కార్మిక జెండా అండతో మరోసారి కార్మికులు విజయం సాధించారు అని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ కూలి రేట్లు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సమ్మె బాట పట్టిన బజారు హమాలీలు విజయం సాధించి ప్రస్తుత కూలి పై 25% రేట్లను సాధించుకున్నారని, భద్రాచలం పట్టణంలోని బజారు హమాలీలు రెండు రోజుల పాటు సమ్మె బాటపట్టగా శుక్రవారం సిఐటియు నాయకత్వంలో వర్తక సంఘం చర్చలు జరిపి ప్రస్తుత రేట్లపై 25 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది అని,కార్మికుల కష్టాలను అర్థం చేసుకున్న వర్తక సంఘం వ్యాపారులు సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచడం అభినందనీయమని అన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంటు గడువు పూర్తి కావడంతో చాంబర్ ఆఫ్ కామర్స్ కి నోటీస్ ఇచ్చి రేట్ల కోసం కార్మికుల సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల అనుగుణంగా కూలీ రేట్లు లేకపోవడంతో కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలితో పూట గడవని కార్మికులు అనారోగ్య బారిన పడితే ఆదుకునే వారే ఉండటం లేదని అన్నారు. బజారు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు స్పందించి బజారు హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలీ కార్మికుల పట్ల వర్తక సంఘం వ్యాపారులు కూడా సానుకూలంగా ఉండాలని కార్మికుల బాధలు కష్టాలను అర్థం చేసుకోవాలని కోరారు ఈ చర్చలలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగని బ్రహ్మాచారి, సిఐటియు నాయకులు బందారు శరత్ బాబు, నేకరికంటి నాగరాజు, ఛాంబర్ అఫ్ కామర్స్ బాధ్యులు చారగుండ్ల దేవి ప్రసాద్, కంభంపాటి సురేష్ బచ్చు శ్రీనివాస్, చారుగుండ్ల శ్రీనివాస్,ఆకుల శ్రీను కార్మికులు అంబటి అర్జున్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయిన నాగార్జున కుటుంబం..

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున కుటుంబం భేటీ అయ్యింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోదీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాగ చైతన్య కూడా మోదీకి ధన్యవాదాలు తెలిపారు. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ బుక్ లాంచ్ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని నాగార్జున కోరగా ఆవిష్కరించారు.

# నాని విషయంలో నో కాంప్రమైజ్..

## భయమెరగని టాలీవుడ్ నిర్మాతలు



సినిమా సినిమాకు కలెక్షన్లు పెరుగుతున్నపుడు కాన్ఫిడెన్స్ లెవల్స్ కూడా పెరుగుతాయి. నాని విషయంలో ఇదే జరుగుతుందిప్పుడు. నిన్నమొన్నటి వరకు కథ డిమాండ్ చేసినా.. మార్కెట్ గురించి ఆలోచించి బడ్జెట్ దగ్గర వెనకడుగు వేసిన నిర్మాతలు ఇప్పుడు ఫ్రీ హ్యాండిస్తున్నారు. నాని నెక్స్ట్ సినిమాల బడ్జెట్ ఊహకు కూడా అందట్లేదు. అంత నమ్మడానికి కారణమేంటి..? సినిమా సినిమాకు నాని రేంజ్ పెరుగుతుంది. మీడియం రేంజ్ హీరోలలో 100 కోట్ల హీరోగా మారిపోతున్నారు న్యాచురల్ స్టార్. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ అందుకున్నారు నాని. దాంతో నిర్మాతల్లో బడ్జెట్ భయాలు మెల్లగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం సొంత నిర్మాణంలో చేస్తున్న హిట్ 3 కోసం దాదాపు 70 కోట్లు ఖర్చు పెడుతున్నారు నాని. నాని తర్వాతి సినిమాల బడ్జెట్ కూడా భారీగానే ఉండబోతుంది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతో చేయబోయే ప్రాజెక్ట్ బడ్జెట్ 100 కోట్ల వరకు ఉండబోతుంది. ఈ సినిమా షూటింగ్ కూడా మొదలైపోయింది. ఈ మధ్యే గ్రాండ్‌గా సినిమాను ఓపెన్ చేసారు. పాన్ ఇండియన్ స్థాయిలోనే నాని ఓదెల సినిమా రాబోతుంది. దీనికి పారడైజ్ అనే టైటిల్ కన్ఫర్మ్ అయింది. నాని లైనప్ చాలా బలంగా ఉంది. ఈయన తర్వాతి సినిమా సుజీత్‌తో ఉండబోతుంది.. అలాగే శ్రీకాంత్ ఓదెల, శైలేష్ కొలను సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. వీటిలో ఏ సినిమాకు బడ్జెట్ లిమిటేషన్స్ లేవు. మొత్తానికి బడ్జెట్ విషయంలో నో కాంప్రమైజ్ అంటున్నారు న్యాచురల్ స్టార్. మినిమమ్ గ్యారెంటీ కావడంతో నిర్మాతలు కూడా సై అంటున్నారు.

# మెగా వారసుడు కసి మీదున్నాడుగా

ఏం చెప్తున్నాడో.. ఏం చెప్పి ఒప్పిస్తున్నాడో తెలియదు కానీ డైరెక్టర్ బుచ్చిబాబు పేరు ఇప్పుడు ఇండియా వైడ్‌గా మార్మోగిపోతోంది. షూటింగ్ కూడా మొదలు కాకముందే రాంచరణ్ మూవీ ఆర్‌సీ16ను నేషనల్ వైడ్ ట్రెండ్ చేసాడు ఈ దర్శకుడు. ఇప్పుడు షూటింగ్ అవుతున్న కొద్దీ దేశమంతా తన సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తున్నాడు బుచ్చిబాబు. ఈ చిత్ర కాస్ట్ అండ్ క్ర్యూ చూస్తుంటే బుచ్చిబాబు కాస్తా బాహుబలి ఇంటర్వెల్ సీన్‌లో ప్రభాస్‌లా కనిపిస్తున్నారు. ఒక్క సినిమా.. ఒకే ఒక్క సినిమా అనుభవంతో అద్భుతాలు చేస్తున్నాడు బుచ్చిబాబు. రేపు ఆర్‌సీ16 ఎలా ఉండబోతుందో అనే విషయం పక్కనబెడితే.. ముందు ఈ ప్రాజెక్ట్‌ను బుచ్చిబాబు సెట్ చేస్తున్న విధానానికే అందరి బుర్ర గిర్రున తిరుగుతోంది. చాలా మంది దర్శకులు కలలో కూడా ఊహించని కాంబినేషన్స్ ఆర్‌సీ16కి కలిపేస్తున్నాడు బుచ్చిబాబు. రామ్ చరణ్‌తో బుచ్చిబాబు ప్రాజెక్ట్ ఓకే అయినపుడే దీనిపై చర్చ మొదలైంది. అంతలోనే ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అంటూ మరో బాంబ్ పేల్చారు బుచ్చి. ఆ షాక్ నుంచి బయటికి రాకముందే శివరాజ్ కుమార్, జాన్వీ కపూర్, దివ్యేందు అంటూ ఆర్‌సీ16 క్యాస్టింగ్ గుట్టు విప్పి మరో షాక్ ఇచ్చాడు.ఆర్‌సీ16లో రామ్ చరణ్‌ను చాలా రగ్డ్ పాత్రలో చూపించబోతున్నాడు బుచ్చి. బడ్జెట్ విషయంలో ఫ్రీడమ్ ఇవ్వడంతో.. కాస్టింగ్ విషయంలో నో కాంప్రమైజ్ అంటున్నారు ఈ దర్శకుడు. ఆర్‌సీ16లో కేవలం కాస్ట్ అండ్ క్ర్యూకే భారీగా ఖర్చు పెడుతున్నారు. రామ్ చరణ్ రూ.100 కోట్లకు పైగానే రెమ్యునరేషన్ అందుకుంటున్నారనే టాక్ వినిపిస్తోంది. బుచ్చిబాబు, జాన్వీ కపూర్, రెహమాన్ కూడా భారీగానే తీసుకుంటున్నారట. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే భారీ షెడ్యూల్ జరుగుతుంది. ఇక రిలీజ్ విషయానికి వస్తే.. ఈ ఏడాది డిసెంబర్ లోనే ఆర్‌సీ16 విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి పెద్ది అనే టైటిల్ కూడా ప్రచారంలో ఉంది. గేమ్ ఛేంజర్ ఆశించిన స్థాయిని చేరుకోలేక నిరాశ పరచడంతో.. ఇదే ఏడాది హిట్ కొట్టి ఫామ్‌లోకి రావాలనే కసితో కనిపిస్తున్నాడు మెగా వారసుడు రాంచరణ్.





## సినిమా చూస్తుంటే కెప్టెన్ కాల్ వచ్చింది

# లేకుంటే ఆ పని చేసుండేవాడిని

నాగ్?పుర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా అదరగొట్టింది. అటు బౌలింగ్?తో పాటు ఇటు బ్యాటింగ్?తోనూ ఇంగ్లాండ్? జట్టును బెంబేలెత్తించి విజయం సాధించింది. అయితే అందరి దృష్టి మాత్రం అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్?పై పడింది. సడెన్?గా వచ్చినప్పటికీ సెన్సేషన్?గా ఆడి సత్తా చాటాడు. ఓపెనర్లు పెవిలియన్ చేరుకున్న తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్?, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్ సమయానికి 94 పరుగులు జోడించాడు. ఈక్రమంలో కేవలం 36 బంతులకే 59 పరుగులు చేశాడు. ఈ క్రమంలో తాజాగా తను జట్టులోకి ఎలా వచ్చాడన్న విషయం గురించి క్లారిటీ ఇచ్చాడు. "మ్యాచ్ జరగనున్న ముందురోజు రాత్రి నేను ఓ సినిమా చూస్తూ ఉన్నాను. ఆ రాత్రంతా నేను దాన్ని అలానే చూస్తూ ఉండాలనుకున్నా. ఎలాగో ఛాన్స్ రాదనే ఫీలింగ్?తో అలా చేయాలనుకున్నా. అయితే అప్పుడే కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి నాకు ఫోన్ కాల్ వచ్చింది. విరాట్?కి మోకాలిలో వాపు వచ్చింది. అందుకే నువ్వు ఈ మ్యాచ్‌లో ఆడాల్సి ఉంటుంది అని అన్నారు. ఇక ఆ మాట విన్న వెంటనే నేను నా రూమ్‌కు వెళ్లి నిద్రపోయాను. అందుకే, నాకు ఈ విజయం, ఈ ఇన్నింగ్స్ రెండూ కచ్చితంగా గుర్తుండిపోతాయి. విరాట్‌కు గాయం కావడం వల్లే నాకు ఈ ఛాన్స్ దక్కింది. అయితే నేను ఈ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగానే ఉన్నా. ఎప్పుడైనా ఛాన్స్ వస్తుందని నాకు తెలుసు" అని శ్రేయస్ అసలు విషయం చెప్పుకొచ్చాడు. గతంలోనూ తనకు ఇటువంటి అనుభవం ఎదురైందని శ్రేయస్ ఈ సందర్భంగా తెలిపాడు. "ఇలాంటిదే గత ఆసియా కప్‌లోనూ జరిగింది. నేను గాయపడటం వల్ల నా స్థానంలో మరొకరిని ఆడించారు. అయితే ఆ మ్యాచ్?లో సెంచరీ సాధించాడు. ఇలా జరగడం చాలా కామనే. నేను గత దేశవాళీ సీజన్ మొత్తం ఆడాను. అక్కడ నేను ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. ఒక ఇన్నింగ్స్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న విషయాలను తెలుసుకున్నాను. నా వైఖరిని నేను అస్సలు మార్చుకోలేదు. అయితే నేను ఆడే విధానంలో మాత్రం కాస్త మెరుగుపర్చుకున్నా" అని శ్రేయస్ చెప్పుకొచ్చాడు

# క్లోజ్ ఫ్రెండ్‌ని ఒక ఆట ఆడుకున్న కింగ్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ మధ్య ఉన్న స్నేహబంధం గురించి క్రికెట్ ప్రేమికులకు తెలిసిన సంగతే. పీటర్సన్ తరచుగా కోహ్లీని ప్రశంసిస్తూ, అతడికి మద్దతుగా నిలుస్తుంటాడు. తాజాగా వీరిద్దరి మధ్య జరిగిన సరదా ఘట్టం ఓ వీడియో ద్వారా వెలుగుచూసి, నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించినప్పటికీ, మోకాలి గాయం కారణంగా విరాట్ కోహ్లీ ఆడలేదు. అయినప్పటికీ డగౌట్‌లో ఉన్న కోహ్లీ, తన టీమ్‌ను ఉత్సాహపరిచేందుకు నిరంతరం ప్రేరేపించాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో ఆటపాట, సరదా చేష్టలతో కోహ్లీ తన మోకాలికి పట్టీ కట్టుకున్నప్పటికీ ఎంతో ఉల్లాసంగా కనిపించాడు. ఈ సందర్భంగా అతను కెవిన్ పీటర్సన్‌తో కాసేపు సరదాగా ముచ్చటిస్తూ, చిన్నగా ఆటపట్టించాడు. కోహ్లీ తన మోకాలి గాయం గురించి వివరిస్తూనే, పీటర్సన్‌ను ఫన్నీగా ఆటపట్టిస్తూ నవ్వులు పూయించాడు. పీటర్సన్‌పై వేలు చూపించి, అతడి గుండెలపై సరదాగా కొడుతూ, తన చేతిని తిప్పేలా చేసిన వీడియో అభిమానులను తెగ ఆకర్షిస్తోంది.

# కింగ్ ఫిట్‌నెస్ పై ప్రిన్స్ అప్‌డేట్ !

## రెండో వన్డేకు వస్తాడా లేదా..?



భారత జట్టు వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్‌పై ఉన్న అనుమానాలను తొలగించాడు. కోహ్లీ కుడి మోకాలి వాపు కారణంగా నాగ్‌పూర్‌లో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌కు దూరంగా ఉండటంతో అభిమానుల్లో ఆందోళన పెరిగింది. అయితే, కోహ్లీ గాయం పెద్ద సమస్యకాదని, ఆదివారం కటక్‌లో ఇంగ్లాండ్‌తో జరిగే రెండో వన్డేకు అందుబాటులో ఉంటారని గిల్ ధృవీకరించాడు. గిల్ మాట్లాడుతూ, "ఇది అంత తీవ్రమైన గాయం కాదు. నిన్నటి ప్రాక్టీస్ సమయంలో విరాట్ బాగానే ఉన్నాడు, కానీ ఈ ఉదయం మోకాలిలో వాపుతో మేల్కొన్నాడు. అయితే, అతను రెండో వన్డేకు ఖచ్చితంగా తిరిగి వస్తాడు" అని చెప్పాడు. నాగ్‌పూర్ వన్డేలో భారత జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించగా, శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన 87 పరుగులతో మెరిపించాడు. గిల్ సెంచరీ చేసేందుకు దగ్గరగా ఉన్నప్పటికీ, తను మోసపోలేదని, 60 ఏళ్ల వయసులో ఉన్నా కూడా అదే షాట్ ఆడేవాడినని సరదాగా వ్యాఖ్యానించాడు. ఇన్నింగ్స్ వేగవంతం చేయడానికి ప్రయత్నించిన గిల్, సాకిబ్ మహ్మూద్ బౌలింగ్‌లో జోస్ బట్లర్ మిడ్-ఆన్ వద్ద అద్భుతమైన క్యాచ్‌తో అవుట్ అయ్యాడు. ఈ సందర్భంగా గిల్ మాట్లాడుతూ, "నేను నా శతకం గురించి ఆలోచించడం లేదు. నేను ఫీల్డ్ ప్లేస్‌మెంట్‌లను గమనించి, దానికి అనుగుణంగా నా షాట్లు ఆడాను. బౌలర్‌పై ఆధిపత్యం చెలాయించాలనుకున్నాను" అని చెప్పాడు. సాధారణంగా ఓపెనింగ్ చేసే గిల్, ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో మూడో స్థానంలో బరిలోకి దిగాడు. అయితే, దీనిపై అతనికి ఎలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశాడు. "నేను టెస్ట్‌లలో 3వ స్థానంలో ఆడుతున్నాను, కాబట్టి ఇది పెద్ద విషయం కాదు. అయితే, ఆ స్థానం ఎల్లప్పుడూ సవాలుతో కూడుకున్నది. జట్టు త్వరగా వికెట్లు కోల్పోతే, తెలివిగా ఆడాలి. మంచి ఆరంభం లభిస్తే, పరుగుల వేగాన్ని కొనసాగించాలి. నా సిద్ధాంతం స్పష్టంగా ఉంది %-% పరిస్థితికి అనుగుణంగా ఆడాలి" అని గిల్ వివరించాడు. భారత యువ ఆటగాళ్లు తరచుగా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడటం గురించి గిల్ మాట్లాడుతూ, ఇది జట్టు వ్యూహం కాదని, ఆటగాళ్ల వ్యక్తిగత ఎంపిక మాత్రమేనని స్పష్టం చేశాడు. "ప్రతి బ్యాట్స్‌మన్‌కు కొన్ని ప్రత్యేక ప్రణాళికలు ఉంటాయి. బ్యాటింగ్‌లో మరిన్ని ఎంపికలు కలిగి ఉండేందుకు చాలా మంది ఆటగాళ్లు నెట్స్‌లో స్వీప్, రివర్స్ స్వీప్‌లను ప్రాక్టీస్ చేస్తున్నారు" అని తెలిపాడు. మూడో వికెట్‌కు శ్రేయస్ అయ్యర్ (59) తో కలిసి 94 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన గిల్, మైదానంలో పరిస్థితులను అంచనా వేసిన తర్వాత పరుగులు చేయడం సులభమైందని చెప్పాడు. "మేము ప్రారంభంలో రెండు వికెట్లు కోల్పోయాము. కానీ, ఫీల్డ్‌ను గమనించి, వెనక్కి తగ్గకుండా ఆడటమే ప్రణాళిక. కొన్ని ఓవర్ల తర్వాత బౌలింగ్ లైన్, లెంగ్త్ ఊహించదగినవిగా మారింది, ఇది మాకు పరుగుల వేగాన్ని పెంచేందుకు సహాయపడింది" అని గిల్ వెల్లడించాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967